
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
సోమవారం 27, జనవరి 2025 పేజీలు 16



## ఇందిరమ్మ రాజ్యం ప్రజల కళ్ళల్లో ఆనందం




2లో..

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా

### నాలుగు పథకాలు ప్రవేశపెట్టిన మంత్రులు

హసన్ పర్తి,జనవరి – 26(ప్రజాజ్యోతి): హసన్ పర్తి మండల పరిధిలోని పెంబర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని మంత్రులు అట్టహాసంగా ప్రారంభించారు.




15లో..

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి సీతక్క



4లో..

– మహనీయులకు నివాళులర్పించిన మంత్రి సీతక్క

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ములుగు మంత్రి క్యాంప్ కార్యాలయంలో, అదేవిధంగా ములుగు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి, డిసిఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను రాష్ట్ర పంచాయితీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ఆవిష్కరించి మహనీయులకు నివాళులర్పించారు.

## వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై
# ఘోర రోడ్డు ప్రమాదం

– నలుగురు మృతి
– రెండు ఆటలపై బోల్తా పడిన భారీ వాహనం



వర్ధన్నపేట జనవరి 26 (ప్రజా జ్యోతి ): ఖమ్మం , వరంగల్ మామునూరు హైవే రోడ్డు వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు.





వర్ధన్నపేట జనవరి 26 (ప్రజా జ్యోతి ):

మామునూరు ప్రమాద సంఘటనను పరిశీలించిన కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ ,పోలీస్ కమిషనర్ ఇతర అధికారులు. నుజ్జునుజ్జైన ప్యాసింజర్ ఆటోలు మృతులు మధ్యప్రదేశ్ భోపాల్ కు చెందిన వారిగా గుర్తింపు . పోలీసుల అదుపులో లారీ డ్రైవర్ యోగేందర్. మామునూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో. రెండు ఆటోలు ప్రమాదానికి గురికాగా ఒక ఆటోలో మధ్యప్రదేశ్ కు చెందిన, ఒకే కుటుంబానికి చెందిన. ఆరుగురు వలస కార్మికులు ప్రయాణిస్తున్నారు. మరో ఆటోలో. ఆటో డ్రైవర్ మాత్రమే ఉన్నారు. ఇందులోనలుగురు మృతి చెందారు. కుటుంబ యజమాని.. సంతోష్, చౌహన్ 48. కుమార్తులై.. ఆర్తి చౌహన్ 20.కిరణ్ చౌహన్ 12. ఘటనలోనే మృతిచెందగా. ఎంజీఎం ఆస్పత్రిలో కుమారుడైనకన్నా చౌహన్ 7. చికిత్స పొందుతూ మృతి చెందాడు సంతోష్ చౌహన్, భార్య చామాబాయ్ 40. కొడుకు ముఖేష్ 20. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు ఆటో డ్రైవర్లైన. ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన. రాపర్తి సాగర్.45. రెండు కాళ్లకు తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్నాడు. మరొక ఆటో డ్రైవర్. మహమ్మద్ శాకీర్ పున్నెలు వాసి.. చికిత్స పొందుతున్నాడు. వీరంతా.. మధ్యప్రదేశ్. భోపాల్ ప్రాంతంలోని.. లలితా నగర్ పోలార్ రోడ్డు వాసులు గా సమాచారం.

2 లో..

# మామునూరు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్యశారద





మొదటి పేజీ తరువాయి

ఖమ్మం నుంచి ఐరన్ లోడ్ తో వరంగల్ వైపు వస్తున్న భారీ వాహనం అదుపుతప్పి అటువైపు వెళుతున్న రెండు ఆటో లపై పడడంతో నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా ఒక్కరూ ఎంజీఎం లో ఒక్కరూ చనిపోయారు. గాయపడ్డ ఇద్దరిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతులను స్వస్థలాలకు తరలించాలని. నిమిత్తం 108 వాహనాల ద్వారా గాయపడ్డ వారిని మెరుగైన చికిత్స అందించుటకు ఎంజిఎంకు పంపిస్తూ మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులని ఆదేశించారు. ట్రక్ డ్రైవర్ మద్యం త్రాగి డ్రైవ్ చేయడం కారణంగానే ప్రమాదం జరిగిందని, అతన్ని మామునూరు పోలీసుల కస్టడీలో అన్నారు. అనంతరం ఎంజీయంలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను జిల్లా కలెక్టర్ పరామర్శించారు. ఈ ఘటనా స్థలంలో సిపి అంబర్ కిషోర్ ఝా ,డీసీపీ రవీందర్ , మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తాసిల్దార్ లో నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి. ఈఈ జితేందర్ రెడ్డి ఎం.హెచ్.ఓ సాంబశివరావు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం ప్రజల కళ్ళల్లో ఆనందం



ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రేషన్ కార్డు ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన మంత్రి కొండ సురేఖ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు



**వర్ధన్నపేట జనవరి 26 (ప్రజా జ్యోతి):** గత పాలకులు కోట్లాది రూపాయల ప్రజా సొమ్మును రైతు భరోసా పేరుతో దుర్వినియోగం చేశారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సొమ్ము వృధా కాకుండా గుట్టలకు రియల్ ఎస్టేట్ భూములకు పోకుండా అర్హులైన రైతులకే ప్రజాస్వాములు అందిస్తోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ల్యాబర్తి శివారు బొక్కల గూడెం గ్రామంలో జరిగిన ప్రజా పాలన సభలో ముఖ్యఅతిథిగా మంత్రి కొండా సురేఖ హాజరై మాట్లాడారు...

ఈ సందర్భంగా నాలుగు గ్యారెంటీ పథకాలైన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఐదుగురు చొప్పున గ్రామసభలో ఎంపిక అయినట్లు అర్హత ధ్రువీకరణ పత్రాలను ఆమె లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ... ఎమ్మెల్యేలు అంతా కలిసి ఇందిరమ్మ రాజ్యం గతంలో పూర్వ వైభవం రావాలని ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో పాటు రైతులకు రైతు భరోసా లాంటి కార్యక్రమాలను ప్రారంభించుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కాంగ్రెస్ పాలనలో 13 నెలల నుంచి నిరంతరం కష్టపడి తాము ప్రజాస్వాములు ఒక్క పైసా ఎక్కడ దుర్వినియోగం కాకుండా ఉండేందుకు అహర్నిశలు కష్టపడుతూ అర్హులైన వ్యవసాయ కూలీలకు రైతులకు అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. అనంతరం లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ సత్య శారద పలు అధికారుల సమక్షంలో లబ్ధిదారులు అర్హత పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ అదనపు కలెక్టర్ సంధ్యారాణి తాసిహిల్దార్ విజయసాగర్ ,ఎంపీడీవో వెంకటరమణ, ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఏపిఓ నాగేశ్వర్ రావు ,జిల్లా అధికారులతో పాటు మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలో లబ్ధిదారుల అర్హతల పట్ల పలు సూచనలు అందించారు , ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి ,అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, వివిధ శాఖల జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు,వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరకుడు వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, గ్రామ పార్టీ అధ్యక్షుడు భాషా,నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మహాముత్తారం, జనవరి 26. ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడవలి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ భారత దేశ ప్రజలకు ఇది చాలా ముఖ్యమైన రోజు ఈ రోజును ప్రతి భారతీయుడు ఎంతో ఉత్సా హంగా జరుపుకుంటారు.ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడానికి ప్రధాన కారణం ఏమిటంటే, 1947 ఆగష్టు 15ని మన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ మన దేశానికి సొంత రాజ్యాంగం లేదు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి బిఆర్. అంబేద్కర్ అధ్యక్షతన ముసాయిదా కమిటీని ఏర్పాటు చేశారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి దాదాపు 3 సంవత్సరాల సమయం పట్టింది. అప్పుడు జనవరి 26, 1950న భారతి రాజ్యాంగం దేశం మొత్తం అమలులోకి వచ్చింది. అందుకే ప్రతి సంవత్సరం జనవరి 26 గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు.మంథని ఎమ్మెల్యే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేదరిక నిర్మూలన, మహిళా అభ్యున్నత, నిరుద్యోగుల కోసం వివిధ దేశాల నుండి పెట్టుబడులను తీసుకువచ్చి మహిళలను ప్రోత్సహిస్తూ, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పన కల్పించడంలో ముఖ్యమైన పాత్ర వహిస్తున్నారని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచడంలో శ్రీధర్ బాబు కష్టపడుతున్నారని నాయకులు తెలిపారు. ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.





## "వివేకానంద యూత్"..ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– జెండా ఆవిష్కరణ చేసి పండ్లు పంపిణీ చేసిన వేల్పుల అఖిల్ యాదవ్**

**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని తిమ్మాపురం గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు యూత్ అధ్యక్షుడు వేల్పుల అఖిల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం జెండా ఆవిష్కరణ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు రాంరెడ్డి,మల్లయ్య,దబ్బేట సారంగపాణి,బిసి సంఘం అధ్యక్షులు వేల్పుల అనిల్ యాదవ్,యూత్ ప్రధానకార్యదర్శి ఉడుత అనిల్ యాదవ్,సభ్యులు ఇటికాల అనిల్,వర్కల ప్రదీప్,వేల్పుల రాంప్రసాద్,రవితేజ,వేల్పుల ప్రసాద్,కొల్కునూరి నాగరాజు,చిన్నపాక విశ్వనాథ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాయపర్తి జనవరి ,26 (ప్రజా జ్యోతి ) :** మండలంలోని పెరుక వీడు ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జానపద, దేశభక్తి పాటలకు నృత్యాలు చేసి చూపరులను ఆకట్టుకున్నారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమోద్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి రమేష్, ఎన్ నరేందర్, పి సమ్మయ్య, ఎం జగన్, మదన కాళేశ్వరరావు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు, పాల్గొన్నారు

## మంత్రి సీతక్క చేతులమీదుగా ఉత్తమ అధికారి ప్రశంసా పత్రం అందుకున్న చేరాలు


**మంగపేట, జనవరి 26(ప్రజా జ్యోతి ):** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంగపేట మండలంలోని మండలవ్యవసాయ అధికారి చేరాలు కు ఆదివారం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గత కొన్ని సంవత్సరాలనుండి మంగపేట వ్యవసాయ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న చేరాలు మండల ప్రజలందరికీ సుపరిచితుడు వ్యవసాయరంగంలో రైతులకు మెలకువలు నేర్పడంలో మండలంలోని అన్ని వర్గాల రైతుల అభిమానాన్ని సంపాదించగలిగారు. వృత్తిలో తనదైన శైలిలో రాణిస్తూ మండలంలో ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. ఉత్తమ అధికారిగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడాన్ని సంతోషిస్తూ మిత్రులు శ్రేయోభిలాషులు పలు రాజకీయ పార్టీల నాయకులు, తోటి ఉద్యోగులు చేరాలుకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో వృత్తి పరంగా ఎంతో ఎదగాలని ఎన్నో అవార్డులు ప్రశంసా పత్రాలు పదోన్నతులు పొందాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు..



# పద్మ విభూషణ్ అవార్డు రావడంతో సంతోషం వ్యక్తపరిచిన దేసు లక్ష్మణ్

**నెక్కొండ జనవరి 26 (ప్రజా జ్యోతి)**

సినీ నటుడు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డు ప్రకటించడంతో ఆదివారం గణతంత్ర దినోత్సవం రోజు వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయలలో నందమూరి బాలకృష్ణ అభిమానులు స్వీట్లు పంపిణీ చేశారు. అఖిలభారత నందమూరి అభిమాన సంఘాల ఉమ్మడి రాష్ట్ర ఉపాధ్యక్షులు దేసు లక్ష్మణ్ మాట్లాడుతూ తండ్రికి తగ్గ వారసుడుగా నటనలో తనకంటూ ఒక ప్రత్యేకతను తెలుగునాట అభిమానులకు చూపించారని, అనర్గళంగా డైలాగులు చదివే సత్తా నందమూరి కుటుంబానికి ఉందని తన నటనను డైలాగుల పరంపరను పరిగపలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి గౌరవించిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి నందమూరి బాలకృష్ణ అభిమానుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి నందమూరి బాలకృష్ణ అభిమానులను అభినందించారు. నెక్కొండ తాసిల్దార్ కార్యాలయం తహసిల్దార్ వేముల రాజ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ పాలకొండ రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, సీనియర్ అసిస్టెంట్ నవీన్ , రాజేష్, సుధాకర్ ,నవీన, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కార్యదర్శి కృష్ణ మీనన్,, నగర గ్రామపంచాయతీ



కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గణతంత్ర దినోత్సవ అవార్డు గ్రహీత దయ్యాల సదానందం, పిఎసిఎస్ సహకార సంఘం బ్యాంకులో చైర్మన్ మారం రాము ,సీఈవో మోడెం సురేష్, పోలీస్ స్టేషన్లో, సర్కిల్ ఇన్స్పెక్టర్ యస్ శ్రీనివాస్, ఎస్సై మహేందర్, తో పాటు జర్నలిస్టులు బివియన్ శాస్త్రి, మునిగ ప్రభాకర్ , దాసరి శ్రీనివాస్,పలుసం పూర్ణచందర్ ,సంఘని మధు, పబ్బతి సుధాకర్ డెక్క సాయికుమార్ పలు కార్యాలయలలో, స్వీట్లు పంపిణీ చేసిన అభిమానులు. కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎం నరసింహారెడ్డి, గరికపాటి రామ్ గోపాల్, ఉపేందర్, నంచర్ల లక్ష్మణ్ చారి, పైండ్ల రాములు, కాశ బోయిన మల్లయ్య, కొత్త వీరారెడ్డి ,యస్.ఉపేందర్, కాశ బోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వినాయక కాలనీలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### – జాతీయ జెండా ఆవిష్కరించిన కాలనీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు



**వరంగల్ సిటీ, జనవరి 26 (ప్రజాజ్యోతి):** నగరంలోని 43వ డివిజన్ నాయుడు పెట్రోల్ పంపు ప్రాంతంలోని శ్రీ వినాయక కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుభాష్ రావు మాట్లాడుతూ కాలనీ ఏర్పడిన దాదాపు 25 సంవత్సరాల కాలంలో ఇది రెండవ సారి మా కమిటీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలని గౌరవ అధ్యక్షులు దొంతూరి నరసయ్య, ఉపాధ్యక్షులు గుజ్జా సోమేశ్వరరావు, కుమారస్వామి మరియు అధిక సంఖ్యలో కాలనీ వాసులందరూ పాల్గొన్నారు.

# ప్రొటోకాల్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి

### – జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి

**మరిపెడ,జనవరి26(ప్రజాజ్యోతి) :** రాష్ట్ర వ్యాప్తంగా పురపాలికల పాలకవర్గ కాల పరిమితి ముగియటంతో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం మునిసిపాలిటీ కార్యాలయాల్లో ఆత్మీయ వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేయటం జరిగిందని,అందులో భాగంగానే మరిపెడ మునిసిపాలిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొటో కాల్ ఉల్లంఘంచారని,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మునిసిపల్ పాలకవర్గ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమానికి అధికారికంగా స్థానిక ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు ఆహ్వానం అందించారన్నారు.అయితే ప్రొటో కాల్ ప్రకారం అధికారిక కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైయ్యే సమయంలో మాజీ ఎమ్మెల్యే కార్యక్రమానికి హాజరవటం, ప్రొటో కాల్ ఉల్లంఘిస్తూ ఎలాంటి పదవీ లేకుండా స్టేజీపై కూర్చొని ప్రసంఘించటం ఏమిటని ప్రశ్నించారు. పూర్తిగా పాలకవర్గం, అధికారుల వైఫల్యం వల్లే ప్రొటోకాల్ ఉల్లంఘన జరిగిందని, దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రా ప్రభుత్వాన్ని, కలెక్టర్ ను కోరారు. 40ఏళు అనుభవం ఉన్న మాజీకి ప్రోటోకాల్ విషయం తెలియపోవటం సిగ్గుచేటన్నారు.ఈ విషయమై కమిషనర్ వివరణ కోరగా ప్రభుత్వ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగిందని..అయితే మునిసిపల్ చైర్ పర్సన్ సింధూర రవినాయక్ ఎమ్మెల్యే ప్రోటో కాల్ గురించి వివరించగా తాను మాట్లాడాతాను అని తెలిపారన్నారు. ఇదే విషయమై ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ కు తెలియజేయటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన అయిలమల్లు,కాంగ్రెస్ నాయకులు షేక్ ఖలీల్, వీసారపు శ్రీపాల్ రెడ్డి,దేవరశెట్టి లక్ష్మీనారాయణ,కొంపెల్లి సురేందర్ రెడ్డి,ఖాదర్,గంధసిరి భిక్షపతి, ఉపేందర్, యాకుబ్, కొండం దశరథ,కుడితి నర్సింహారెడ్డి,గుండాగాని వెంకన్న, యాకుబ్, షాజీద్, అఫ్సర్,సత్తార్ పాషా, యాకుబ్ జానీ,బానోత్ నరేష్, మంగీలాల్,బుర్ర నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మంగపేట, జనవరి 26(ప్రజా జ్యోతి ):** బోర్ నర్సాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ చిట్యాల నరేష్ తల్లి చిట్యాల మంగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25%ఎస్త్ర% బియ్యం,మూడు వేల రూపాయల ఆర్థిక సాయం ఆదివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రావుల రమణ, పార్టీ నాయకులు మూగల రమేష్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా వారియర్స్ ముగల రాము,సాధనపల్లి రవి,బొడ మహేష్,చిట్యాల రవీందర్, కేశవులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వైష్ణవిస్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మంగపేట, జనవరి 26(ప్రజా జ్యోతి ):** మంగపేట మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవిస్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేడుకకు ముఖ్య అతిథిగా మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి జెండా ఆవిష్కరణ చేశారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.వేడుకలో విద్యార్థులు నృత్యం, నాటకాలు, దేశ యోధుల వేశాదారణాలలో అలరించారు.ఈ వేడుకలలో స్కూల్ కరస్పండెంట్ రావుల రాజేశ్వర్ రావు, రాజా , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సంగెం,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని విద్యాభారతి హైస్కూల్ లో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషధారణలతో మార్చ్ ఫస్ట్ చేస్తూ స్కూల్ నుండి సంగెం గాంధీ సెంటర్ వరకు ర్యాలీ తీస్తూ గ్రంథాలయం ఆటో స్టాండ్ ఇందిరాగాంధీ విగ్రహం ల వద్ద జెండా ఆవిష్కరణల లో పాల్గొన్నారు.విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పోషాల మధు,ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేష్,శ్రీను, దీక్షిత్, రాజు, వినోద్,ఉష జ్యోతి,భవాని, మధులిత, సంధ్య, మౌనిక,హారిక, అనిత,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో కాంగ్రెస్ నాయకుల పెత్తనం

**ఇనుగుర్తి జనవరి 26 (ప్రజా జ్యోతి):** మండలంలోని పాతతండ గ్రామంలో పథకాల అమలుకు సమావేశం నిర్వహించగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇస్లావత్ చందు గ్రామ కార్యదర్శి కుర్చీలో కుర్చోని లబ్దిదారుల ఎంపికలో తానే అధికారిగా వ్యవరించడం చర్చనియంశంగా మారింది.పలువురు గ్రామస్తులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుల పెత్తనం ఎంటి అని ప్రశ్నించగా మా ప్రభుత్వ మా ఇష్టం అంటూ బదులు ఇవ్వగా ఆందోళన నెలకొంది



# చెల్పూర్ వర్తక సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 26**

గణపురం మండలంలోని చెల్పూర్ లోని శ్రీ శ్రీనివాస వర్తక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అయితు రమేష్ అధ్యక్షులు పుట్టపాక కిరణ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం గౌరవ అధ్యక్షులు అడ్డూరి శ్రీధర్ రావు ములుకనూరి యాదగిరి సూర సంతోష్ , ప్రధాన కార్యదర్శి ఎన్ అశోక్ ,కోశాధికారి పి రవీందర్ ఉపాధ్యక్షులు ముదురుకోళ్ల రమేష్, గడి రాజబాబు, పెండ్యాల రఘుపతి, దుంప నర్సయ్య, ముప్పిడోజు శ్రీనివాస్, అటుకపురం వీరాచారి యుగేందర్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ ముప్పిడోజు రాజు, ఆవుల శంకర్, అడ్డగుడి రాజేందర్, క్యాతరాజు



సంతోష్, సంయుక్త కార్యదర్శి పట్టెం భద్రయ్య, ప్రచార కార్యదర్శులు గిద్దమారి సుధాకర్ రెంటాల రమేష్ గడ్డం ఇజ్జిగిరి పెద్ది సతీష్.నడిగొట్టు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**– మహనీయులకు నివాళులర్పించిన మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ములుగు మంత్రి క్యాంప్ కార్యాలయంలో, అదేవిధంగా ములుగు జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమానికి, డిసిఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను రాష్ట్ర పంచాయితీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ఆవిష్కరించి మహనీయులకు నివాళులర్పించారు. అనంతరం ములుగు సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యార్థులతో కలిసి కొద్ది సేపు వాళ్ళతో కలిసి తెలంగాణ రాష్ట్ర గీతాలాపన నృత్యాన్ని వీక్షించి విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ప్రజాప్రభుత్వం తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తోంది.జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్రగీతంగా ప్రకటించుకున్నాం.ఇచ్చినమాట ప్రకారం పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తో పాటు రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళా శక్తి క్యాంటీన్లు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన నాటి నుండి ఇప్పటి వరకు 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసుకున్నామని,ఉద్యోగాల భర్తీ పారదర్శకంగా



నిర్వహించామని, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని,రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని మంత్రి అన్నారు.ప్రజా ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తోందని,రైతు భరోసా కింద రైతులకు ఎకరానికి రూ.12 వేలు ఇస్తామని,ఈఏడాది రికార్డు స్థాయిలో వరిఉత్పత్తి జరిగిందని, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని,ప్రభుత్వ హాస్టళ్లలో పౌష్టికాహారం అందిస్తున్నామని, రాష్ట్రంలో స్కిల్ డెవలప్ మెంట్ పై ప్రజా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా,బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి దిక్సూచి తెలంగాణ

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పతకాలు ఎమ్మెల్యే గండ్ర**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 26** : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులను ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంక్షేమానికి చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఆదివారం గణపురం మండలం బుర్రకాయలగూడెం గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అర్హులకు పంపిణి కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఇచ్చిన మాట మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు వంటి నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు ప్రారంభించటం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేస్తామని ఆయన తెలిపారు.ప్రజల ఆశీర్వదించి ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన సంవత్సరకాలం లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేశామని , ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 22 వేల కోట్లతో రైతులకి రుణమాఫీ చేశామని, సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12 వేలు పెట్టుబడి సాయం నేటి నుండి ఇస్తున్నామని అన్నారు.భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదలకు ఇండ్లు నిర్మాణానికి దశలు వారిగా 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్లుగా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, పరిశీలన చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 55 ఉద్యోగాలు నియామకం చేపట్టినట్టు ఆయన తెలిపారు.రాష్ట్ర



ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి ఆశీర్వాదంతో 13 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నేడు ఒకే రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పథకాలు ప్రారంభించటం శుభపరిణామని, ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. 16 నుండి 20వ తేదీ వరకు జరిగిన క్షేత్రస్థాయి విచారణ, తదుపరి 21 నుండి 24 వరకు జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు లేని వ్యక్తులు నుండి దరకాస్తులు తీసుకున్నామని తెలిపారు. రైతు భరోసాకు సాగుకు అనుకూలమైన ప్రతి ఎకరాకు సంవత్సరానికి 6 వేలు చొప్పున రెండు విడతలుగా 12 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు భూమి లేని వ్యవసాయ కూలీలకి 12 వేలు చొప్పున ఇవ్వనున్నట్లు తెలిపారు.ఇందుకు గాను 2023-24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఉపాధి హామీ పథకం పనులు పూర్తి చేసిన భూమి లేని కుటుంబాలు అర్హులని తెలిపారు. ఈ నాలుగు పథకాలకు పారదర్శకంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గణపురం మండలం బుర్రకాయల గూడెంలో ఇందిరమ్మ ఇండ్లు114 మందికి,రైతుభరోసా 470 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 48 మందికి, 32 మందికి రేషన్ కార్డులు మంజూరు అయిన లబ్ధిదారులకు మంజూరు ప్రతులు అందచేశారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన పార్టీ నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 26** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణపురం మండల కేంద్రంలో %దీ=ూ% పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన బి%దీ=ూ% పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, %ూాజూ% మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ లు కట్ల శంకరయ్య,పెంచాల రవీందర్,సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి గౌడ్,డాక్టర్ గంజి జన్నయ్య,మార్త సుధాకర్, గందు శ్రీధర్,యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, %వీణ% వాజిత్,సింహాచలం,రాపర్తి సాయిరాం,తరాల చక్రి, మార్క వికాస్, అరెల్లి అభి,హాఫీజ్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## గణపేశ్వర ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 26**

గణపురం మండల కేంద్రంలోని గణపేశ్వర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు రచయిత, కవి తాళ్లపల్లి యాదగిరి గౌడ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నాగపురి




శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ పిఎసిఎస్ చైర్మన్ కన్నె బోయిన కుమార్ యాదవ్, ఎండి చోటే మియా,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్, గణపురం గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్లకొండ నారాయణ గౌడ్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, గంధం ఓదాకర్, పాత్రికేయులు తంగళ్లపల్లి వెంకన్న, రౌతు కిషోర్, లావుడియా వినోద్ కుమార్, పైడిమల్ల నరేష్, కొయ్యల గౌతమ్ గౌడ్, గొర్రె ఎల్లయ్య యాదవ్, పెద్ది ప్రశాంత్, తాళ్లపల్లి యుగంధర్ గౌడ్, పసునూటి శంకర్ బాలాజీ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 26:** గణపురం మండల కేంద్రం లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గణపురం మండల కేంద్రంలో %దీజీూ% పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు గారు ఈ కార్యక్రమంలో %దీజీవీ% కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్,బిజెపి సీనియర్ నాయకులు సోమ దామోదర్,బిజెపి మండల నాయకులు,చింతి రెడ్డి పాపి రెడ్డి ,దుగ్గుషెట్టి పూర్ణ చందర్, వద్దే రాజశేఖర్,రామారావు, డాకురి కృష్ణ రెడ్డి,సాయి పటేల్,రమేష్ తదితరులు పాల్గొన్నారు



# ములుగు జిల్లా కేంద్రంలోని ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర**

**– గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరైన మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):** భారత 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ముఖ్యఅతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క,ఎస్పీ శబరీష్,ఓఎస్డీ మహేష్ బాబా గీతే,ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సిహెచ్. మహేందర్ జీ,సంపత్ రావు, అదనపు ఎస్పీ సదానందం,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,ఆర్డీఓ వెంకటేష్, ఆయాశాఖల జిల్లా అధికారులు, సిబ్బంది,తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సాహంగా ప్రదర్శించారు.రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు.బాలబాలికలు డ్రెస్ కోడ్ ధరించి తమ అభినయంతో అలరింపజేశారు.ఎదనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరిదృష్టిని ఆకర్షించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు మంత్రి,కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు.స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కిట్స్ పంపిణీ, ఈడి ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ బోర్ వెల్/ట్యూబ్ వెల్ చెక్కులను, డిఆర్ డిఓ(ఎస్ హెచ్ జీ) 20 కోట్లు చెక్కులు మంత్రి సీతక్క,కలెక్టర్ పంపిణీ చేశారు.వ్యవసాయ,ఉద్యానవన, జిల్లాగ్రామీణాభివృద్ధి సంస్థ, అటవీ,పశువైద్యం,వైద్యం,స్త్రీ, శిశు సంక్షేమం,సివిల్ సప్లయ్, విద్యుత్,ఆర్టీసీ,హౌసింగ్ తదితర శాఖలఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు.

# 76వ గణతంత్ర వేడుకల్లో త్రివర్ణ పతాక రెపరెపలు

**నర్సింహులపేట జనవరి 26 (ప్రజా జ్యోతి):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో త్రివర్ణ పతాకాలు ఎగరవేశారు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో చప్పిడి నాగరాజు రక్షకభట నిలయంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోతు సురేష్ మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏం. ఈ.ఓ రామ్మోహనరావు పి.ఎ.సి.ఎస్ కార్యాలయంలో చైర్మన్ సంపెట రాము పశు వైద్య అధికారి కార్యాలయం లో సట్ల సామ్య చందర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ కిన్నెర యాకయ్య అంబేద్కర్ విగ్రహం దగ్గర యువజన సంఘ అధ్యక్షులు ఎర్ర వెంకట్రాంనర్సయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పీ.డీ.ఓ మాధవి రైతు వేదికలో వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ ఇందిరా క్రాంతి పథకము( వెలుగు) కార్యాలయంలో ఏ.పి.ఎం వీరన్న మండలంలోని వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఆయా పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాక ఆవిష్కరణలు గావించారు.



# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– రెపరెపలాడిన త్రివర్ణ పతాకం**



**వాజేడు, జనవరి 26, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండలంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను త్రివర్ణ పతాకం ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. 26 జనవరి 1950వ సంవత్సరాన దేశంలో రాజ్యాంగం అమలులోకి రాగా ప్రతి ఏటా ఈ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. మండలకేంద్రంలోని తహసీల్దార్, మండల ప్రజా పరిషత్, పోలీస్ స్టేషన్ లతో పాటు మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, వైద్యశాలలు, బ్యాంక్ లు, కళాశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలు, ప్రవేట్ సంస్థలలో ఆయా కార్యాలయాల అధికారులు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి మిఠాయిలను పంచారు. తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో తహసిల్దార్ శ్రీనివాసరావు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రగతి పథంలో దూసుకువెళ్తూ భారతదేశం నేడు విశ్వగురువుగా అవతరించడం భారతీయులుగా మనందరికీ గర్వకారణమని, రాజ్యాంగ రూపకర్తల ఆశయాలను నెరవేరుద్దాం...మన దేశ ప్రజలందరూ ఆనందంగా, ఆత్మగౌరవంతో, సమానత్వంతో జీవించేందుకు ఉద్దేశించిన రాజ్యాంగాన్ని గౌరవిస్తూ దేశ ఉన్నతికి పాటుపడుదామని, గణతంత్ర భారతం వెల్లివిరుస్తోందని, రాజ్యాంగ స్ఫూర్తి మువ్వన్నెల జెండాకి సగర్వంగా సలాం చేస్తుందని, మండల ప్రజలందరికీ, ఉద్యోగస్తులకు, విద్యార్థులకు, మేధావులకు అఖండ భారతజాతికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ విజయ, ఎస్ఐ లు ఎన్.రాజ్ కుమార్, గుర్రం కృష్ణ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మాజీ జెడ్పిటిసి, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు పంపిణీ




**వాజేడు, జనవరి 26, ప్రజాజ్యోతి:** పేదవాడి కళ సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని వాజేడు సొసైటీ అధ్యక్షుడు ఎగ్గడి అంజయ్య అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 4 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లులు, కొత్త రేషన్ కార్డుల వంటి నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి అర్హులైన పేదవారిని గుర్తించి మంజూరైన పత్రాలను పంపిణీ చేశారు. దీనికి వాజేడు మండలంలోని టేకులగూడెం పంచాయతీని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించారు. ఆదివారం ఆగ్రామంలో గ్రామ సభ నిర్వహించి ఈ పథకాలలో ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మండల అధికారులు, సొసైటీ అధ్యక్షుడు ఎగ్గడి అంజయ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అంజయ్య మాట్లాడుతూ ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరిని పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాలేదని ఎవరు బాధపడవద్దని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ గ్రామ సభలో మండల స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీకాంత్, ఎంపీడీఓ విజయ, ఏపీఓ రాజు, ఆర్ఐ కుమారస్వామి, ఏఈఓ జాఫర్, పంచాయతీ కార్యదర్శి రవీందర్, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు

# ఐడి కార్డులు బహుకరణ

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రం లోని జడ్పీ హై స్కూల్ లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు పూర్వ విద్యార్థి మిల్కూరి యుగేందర్ ఐడి కార్డులను బహుకరించారు.విద్యార్థులకు ఐడి కార్డులు అందజేసిన మిల్కూరి యుగేందర్ ను జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు టి. రాధిక,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఫరీనా బేగం,పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థుల విద్యకు చేయూతనందించుటకు ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఊరి బడులను ఉన్నతంగా మలచుటకు పూర్వ విద్యార్థులు,దాతలు, బడి అభివృద్ధి మనందరి బాధ్యత అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు.



# మరిపెడలో ఘనంగా గణతంత్ర వేడుకలు

– ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించిన అధికారులు




**మరిపెడ,మరిపెడ26(ప్రజాజ్యోతి):** మరిపెడ మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉదయాన్నే జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డి.సైదులు,స్పెషల్ అధికారి కిరణ్,మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ కే.నరేష్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో సీఐ రాజ్ కుమార్ గౌడ్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయ, వ్యవసాయ కార్యాలయంలో ఏడీఏ విజయ్ చంద్ర,ఏవో వీరాసింగ్, పీఏసీఎస్ కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్,పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి,ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో ఎల్లమ్మ, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈ పావని, పలు కార్యాలయాల్లో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో విద్యార్థులకు తహసీల్దార్ సైదులు నోట్ పుస్తకాలు అందించగా,సీనియర్ జర్నలిస్టు శ్రీరంగం శ్రీనివాస్, మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండీ రియాజ్ పాషా విద్యార్థులకు అందించారు. ఆయా కార్యక్రమాల్లో మునిసిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్,వైస్ చైర్మెన్ బుచ్చి రెడ్డి,కౌన్సిలర్లు వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, శ్రీను,రేఖ లలిత వెంకటేశ్వర్లు,భద్రయ్య,పానుగోతు సుజాత వెంకన్న,బోడ పద్మ కోటేష్, ఊరుగొండ శ్రీను,బానోతు కిషన్,బోడ హతిరాం,ఎడెల్లి పరశురాములు,భిక్షం, గంధసిరి ఉపేంద్ర లింగమూర్తి,కౌసల్య గణేష్,కో ఆప్షన్లు ఉప్పల నాగేశ్వర్ రావు,షేక్ మక్సూద్,దేవరశెట్టి శ్రీలత లక్ష్మీనారాయణ,షేక్ ఖైరుణ్ హుస్సేన్, మునిసిపల్ సిబ్బంది,తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ శరత్,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో సోమ్లా నాయక్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ గురిజాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామ పురవీధుల గుండా ప్రభాతభేరిని నిర్వహించారు ముందు భారతమాత అంబేద్కర్ సుభాష్ చంద్రబోస్ ఇతర జాతీయ నాయకుల వేషధారణతో గ్రామ ప్రజలను ఆకట్టుకున్నారు తదనంతరం పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయురాలు పెద్దిరెడ్డి అర్పిత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థిని విద్యార్థులు పలు రకాల పిరమిడ్ విన్యాసాలను నృత్యాలను ప్రదర్శించారు విద్యార్థుల పాటలు ఉపన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. హెచ్ఎం అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రధానోత్సవానికి నర్సంపేట కిరాణా వర్తక సంఘ అధ్యక్షులు దాసరి నరసింహారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను నిస్వార్థ ప్రజా సేవను నిత్యం స్మరించుకుంటూ భవిష్యత్తు భారతాన్ని ఉజ్వలంగా నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషించాలని రాజ్యాంగం అమల్లోకి వచ్చిన నేటి రోజున విద్యార్థిని విద్యార్థులు కర్తవ్యంగా పౌరులుగా ఎదుగుతామని ప్రతిజ్ఞ చేయాలని అన్నారు అప్పుడే గణతంత్ర దినోత్సవ ఆనికి సార్థకత చేకూరుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘ బాధ్యులు శ్రీరాముల పోశెట్టి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ చంద్రశేఖర్ ఎమ్ఏసాదత్ ఏ చంద్రకళ ఎండి రాయబోస్ ఎం నాగరాణి బి రవి కుమార్ బి రవీందర్ బి రమేష్ ఎం రాజేష్ సిహెచ్ సంతోష్ జీ రమేష్ మంజుల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగ క్రీడాకారులకు ఘన సన్మానం

**వరంగల్ సిటీ, జనవరి 26 (ప్రజాజ్యోతి):** దివ్యాంగుల నేషనల్ వీల్ చైర్ క్రికెట్ పోటీలలో మహారాష్ట్ర మరియు తెలంగాణ రాష్ట్రాలకు ఇటీవల జరిగిన టెస్ట్ మ్యాచ్ లో తెలంగాణకు చెందిన దివ్యాంగ క్రికెట్ టీం ఘన విజయం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ, వరంగల్ జిల్లా కమిటీ తరపున ఆదివారం నగరంలోని పుప్పాలగుట్టలో తెలంగాణ దివ్యాంగ వీల్ చైర్ క్రికెట్ టీం వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్ అండ్ కెప్టెన్ వరుణ్ జాన్, క్రీడాకారులు మండల అశోక్, శివరాంజి, కోచ్ మధు, అసిస్టెంట్ కోచ్ సందీపపుల్మీమీ, మేనేజర్ ఇనయ్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అజీమ్ మాట్లాడుతూ పారా దివ్యాంగుల క్రికెట్ క్రీడలలో మన తెలంగాణ రాష్ట్రం విజయం సాధించడం రాష్ట్రంలోని దివ్యాంగులందరూ



గర్వించదగ్గ విషయం. ఈ క్రీడాకారులంతా వరంగల్ జిల్లాకు చెందినవారు కావడం మనకు గర్వకారణం అని అన్నారు. ఇలాగే భవిష్యత్తులో వీరు మరెన్నో విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గడాల రమేష్, వరంగల్ జిల్లా నాయకులు బండి చక్రపాణి, గ్ర సతీష్, బత్తిన్ రాజు, చెన్నూరి మహేష్, ఎండి సాదిక్, రాగి వేణుగోపాల్, బైల గోపి మరియు పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** ప్రాథమిక ఉన్నత పాఠశాల ముతోజిపేట గ్రామం నందు 76వ గణతంత్ర దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం మరియు ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు యూత్ మెంబర్లు చిన్నారి



విద్యార్థిని విద్యార్థులు కలిసి ఆనందంగా జరుపుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీల నందు గెలుపొందిన చిన్నారి విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అయినటువంటి కొంపెల్లి వీణ విజేందర్ రెడ్డి 4000 రూపాయల బహుమతులను ప్రధానం చేశారు చిన్నారులు విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో బాగా చదివి గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో భారతదేశ అభివృద్ధిలో చిన్నారి విద్యార్థులు ఉన్నత వ్యక్తులుగా ఎదిగి ఈ గ్రామానికి, దేశానికి మంచి పేరు తేవాలని కోరారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోలి శ్రీనివాస్ రెడ్డి పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం ధరావత్ మౌర్య, వెంకటేశ్వరరావు కొడెం సాంబయ్య కోర్ర రమేష్,గోవర్ధన్ రెడ్డి, మనస్విని,శ్రీలత,వహీదా తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు అవార్డులు

**వెంకటాపురం,జనవరి 26 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో విధి నిర్వహణలో భాగంగా అత్యుత్తమ సేవలు అందించిన వెంకటాపురం మండల అధికారులు తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేంద్రప్రసాద్,మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ చంద్రకళ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు.ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు బాధితులకు అండగా నిలబడి వారికి సహాయ సహకారాలు అందించి,ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించి ప్రజా సమస్యలను పరిష్కరించిన అధికారులను గుర్తించి ప్రభుత్వం అందించే ఉత్తమ సేవా అవార్డులను అందుకున్న మండల అధికారులకు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు,రాజకీయ నాయకులు,మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.


## జాతీయ జెండాను ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వర్ధన్నపేట జనవరి 26 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట టౌన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.అనంతరం మేర సంఘం భవనం నందు సంఘం వారు ఏర్పాటు చేసిన జాతీయ జెండా ని ఆవిష్కరించారు, కార్యక్రమంలో ఎమ్మార్వో విజయ్ సాగర్. ఎంపీడీవో వెంకటరమణ, మునిసిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్, సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్,దేవస్థానం చైర్మన్ కమ్మ గోని ప్రభాకర్, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలువివిధ అనుబంధ సంఘాల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీటిసి పులి

**టేకుమట్ల జనవరి 26 (ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సముద్రాల కోమల – తిరుపతి దంపతుల కూతురి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన టేకుమట్ల మాజీ జడ్పీటిసి పులి తిరుపతిరెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు,మండల యూత్ నాయకులు పోన్నమనేని ప్రవీణ్ రావు,మాజీ సర్పంచ్ రాచమల్ల సంపత్, రాచమల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# జమాల్ పురం గ్రామంలో ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవం

**పర్వతగిరి, జనవరి 26 (ప్రజా జ్యోతి)**

పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో మండల తహసిల్దార్ టి.వెంకటస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక 4 పథకాల ప్రారంభం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరుకుడు వెంకటయ్య తో పాటు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, మండల స్పెషల్ ఆఫీసర్, వరంగల్ డిపిఓ కల్పన, ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్, ఏవో ప్రశాంత్ కుమార్, ఎస్సై ప్రవీణ్, ఎంపీవో పాక శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొని అర్హతగల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం రాళ్లు రప్పలు గుట్టలకు వెంచర్లకు రోడ్లకు రైతుబంధు ఇచ్చిందని, కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాత్రం సాగుకు యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య ఉద్దేశం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడమే లక్ష్యం అని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఉంటే చూసుకొని ఓర్చుకోలేక బిఆర్ఎస్, బిజెపి నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము మాటల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపిస్తూ నాలుగు పథకాలు ఎంపిక చేసుకొని అర్హులైన వారికి పారదర్శకంగా ఈ ప్రభుత్వ పథకాలు



అందించాలని ఆదివారం ప్రారంభం చేసుకుంటున్నామని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ రావు మాట్లాడుతూ అనతి కాలంలోనే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుంటే ఓర్చుకోలేని బిఆర్ఎస్ నాయకులు అమాయక ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, మంత్రి వర్గ సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. అనంతరం సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో జమాల్ పురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జున్ను కనుకయ్య, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాట్ల ఉన్నత పాఠశాలలో అంగరంగ వైభోగంగా గణతంత్రదినోత్సవ ఉత్సవాలు

**దంతాలపల్లి జనవరి 26 (ప్రజా జ్యోతి):** దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన డెబ్బై ఆరవ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభోగంగా జరిగాయి ఈ కార్యక్రమం ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుత విద్యాసంవత్సరం మా ఉపాధ్యాయుల కృషి ఫలితంగా విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో తెలంగాణ సారస్వత పరిషత్ వారు నిర్వహించిన పోటీల్లో ప్రతి ఈవెంట్ లో ప్రథమ స్థానంలో గెలుపొంది పాఠశాలకు మంచి పేరు తెచ్చారని ఇటీవల జరిగిన ఎల్టా వారు నిర్వహించిన ఆంగ్ల ప్రతిభ పోటీల్లో మండల స్థాయిలో ప్రథమ జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి పొందడం జరిగిందని విద్యార్థులను అభిమానించారు గ్రామ పెద్దల సహకారం తో ఉత్తమ పాఠశాలగా తీర్చి దిద్దుతున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ ఎనిమిది వేల రూపాయిలు కాంట్రాక్టర్ జహంగీర్ రెండు వేల రూపాయలు గేమ్స్ లో గెలుపొందిన వారికి ప్రైజెస్ నిమిత్తం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా యూత్ మెంబర్స్ పంజా నరేష్ చిత్తలూరి నవీన్ గుండగాని హరీష్ కొమ్మినేని యాకంతం లు పదవ తరగతి విద్యార్థులకు స్టడీ అవర్ లో స్నాక్స్ ఇవ్వడానికి ఆరు వేల రూపాయిల



చెక్ ఇచ్చి వారి దాతృత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు నృత్యం పిరమిడ్ పాటలు ఉపన్యాస పోటీల్లో పాల్గొని ఊరు పెద్దలను వారి ప్రతిభతో అబ్బుర పరిచారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కొమ్మినేని రవిందర్ అమ్మా ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ కొత్త ఎల్లమ్మ, యూత్ ప్రెసిడెంట్ కృష్ణమ రాజు యూత్ సభ్యులు పంజా నరేష్ చింతలూరి నవీన్ గుండగాని హరీష్ కొమ్మినేని యాకాంత్ గ్రామ పెద్దలు యూత్ సభ్యులు పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్ స్వప్న రమేష్ సునీత ప్రేమకుమార్ రామయ్య సాయికుమార్ రోషిణి యాకస్వామి మాధవి రిచిత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం. మన దేశం యావత్ ప్రపంచానికి ప్రజాస్వామ్య విలువలను అందించడంలో అగ్ర రాజ్యాంగ నిలిచింది అనడంలో ఎలాంటి సందేహము లేదు. అలాంటి ప్రజాస్వామ్య గణతంత్ర దినోత్సవం జరుపుకునేందుకు మనందరం ఎంతో గర్వకారణంగా భావించాలి. రిపబ్లిక్ డే సందర్భంగా మన భారతదేశం రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామిక విలువలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తెలుసుకోవడం అనేది తప్పనిసరి. ఈ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడం ద్వారా యావత్ ప్రపంచానికి మన దేశం ఒక చుక్క ఇలా నిలుస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు వడ్డేపల్లి నరసింహారాములు, కట్ల రామచంద్రారెడ్డి, గడ్డం ఆంజనేయులు, పట్టణ కౌన్సిలర్లు శీలం రాంబాబు, జుర్రు రాజు యాదవ్, రూరల్ మండల అధ్యక్షుడు తనుగుల అంబేద్కర్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్, సీనియర్ నాయకులు ఠాగూర్ రవీందర్ సింగ్, కొంపల్లి రాజేందర్, గంగిడి మహేందర్ రెడ్డి, పొదిళ్ల రామచందర్, సన్నిహితులు సైపా సురేష్, బాదం రంజిత్, యువ మోర్చా జిల్లా నాయకులు జూలూరి మనీష్ గౌడ్, అచ్చ దయాకర్, కొంకిస విగ్నేష్ గౌడ్, బానోతు రాజేందర్, మహిళా నాయకురాలు సూత్రపు సరిత, కస్తూరి అలాగే వివిధ మండల నాయకులు, పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, సన్నిహితులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్ రావు, ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగ జ్యోతి, పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాజ్యాంగ పునాదుల మీద దేశం నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, గై అశోక్, ఇర్ప విజయ, గొట్టి ముక్కల. ఈశ్వరి, ప్రదీప్ రావు, ఆకుతోట చంద్రమౌళి, గండి కుమార్, వేల్పుల సత్యనారాయణ, గరిగె రఘు, గొర్రె సమ్మయ్య, బైకని ఓదెలు, దూడబోయిన శ్రీనివాస్, ఎండి యూనస్, కోల వెంకన్న, కళాలి అనిల్, రాసమల్ల సురేందర్, అజ్మీర యశ్వంత్, దొడ్డ వెంకటరెడ్డి, గంధ్రతి దామోదర్, దానరి రమేష్, కుమార్, పాలెపు శ్రీనివాస్, బైకని సాగర్, పోరిక విజయరాం నాయక్, దుర్గం రమణయ్య, మాదం సాగర్, రాం దాస్, కోగిల మహేష్, ఆదిరెడ్డి, ముడతనపల్లి మోహన్, చిట్టి బాబు, బుజారవు, చంద్రబాబు, రఘు, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వెంకటాపురం, జనవరి 26 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు, పలు రాజకీయ పార్టీల దిమ్మల వద్ద మండల నాయకులు జాతీయ జెండాలను ఎగరవేసి జనగణమన గీతాలాపన చేశారు. రెవెన్యూ కార్యాలయంలో తాహశీల్దార్ లక్ష్మీ రాజయ్య, వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ చిడెం. మోహన్ రావు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, పోలీస్ స్టేషన్, ఫారెస్ట్ ఆఫీసుల్లో సంబంధిత అధికారులు, బస్టాండ్ ప్రాంతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ దిమ్మ వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షులు గంప. రాంబాబు, ప్రభుత్వ అతిథి గృహం ముందర ఉన్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా అధికార పార్టీ నాయకుల మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న నాలుగు పథకాలను రిపబ్లిక్ డే సందర్భంగా ఈనాటి నుండి అమలు పరచడం మొదలు పెడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, పలు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాయపర్తి ,జనవరి 26, ప్రజాజ్యోతి.**



రాయపర్తి మండల కేంద్రంలోని లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆదివారం 26వ జనవరి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోనీ ఉత్త కార్యాలయాలలో కూడా జాతీయ జెండా నెగరవేసి మిఠాయిలను పంచారు. ఈ సందర్భంగా లహరి పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ రవిచంద్ర మాట్లాడుతూ 1950 జనవరి 20న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని సర్వసత్తాక గణతంత్ర దినోత్సవంగా ప్రకటించబడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి ఉపాధ్యాయులు సబితా, శ్వేతా ,ప్రవంతి, అన్నపూర్ణ అనురాధ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ఆదర్శ కాలనిలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బూస నరసయ్య

**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని రామచంద్రపురం గ్రామంలో కేసీఆర్ ఆదర్శ కాలనీ అధ్యక్షులు భూస నరసయ్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బూస నరసయ్య మాట్లాడుతూ..దేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయిందని,ప్రజల గుండెల్లో దేశభక్తి ఉండాలని కోరారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కెసిఆర్ ఆదర్శ కాలనీ సభ్యులు మాజీ అధ్యక్షులు మాజీ ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు కోశాధికారులు. గౌరవ పెద్దలు రుషగాని తిరుపతి నాగరబోయిన రమేష్ ముదురుకోళ్ల నాగరాజు సందీప్ రారాజు వేల్పుల ఆంజనేయులు,అనిల్ రాజు శ్రీకాంత్ కర్ణాకర్ చారి రవి నిరంజన్ సుధాకర్ దేవదాస్ రాజు పాపయ్య రాజు అఖిల్ తదితరులు పాల్గొన్నారు



## ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్న మండల అధికారులు

**పర్వతగిరి,జనవరి 26 (ప్రజా జ్యోతి):** గణతంత్ర దినోత్సవం సందర్బంగా ఉద్యోగుల సేవలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు ప్రకటించగా! పర్వతగిరి మండలానికి చెందిన పలువురు ఉద్యోగులు ఆదివారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్నారు. వారిలో పర్వతగిరి ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్, ఉత్తమ కార్యదర్శులుగా అవార్డు పొందిన సల్లూరి రఘు, కల్లెపు సదానందం, మామిడి సరిత,



మొయినుద్దీన్, ఉత్తమ ఈ పంచాయతీ ఆపరేటర్ షబానా గణతంత్ర దినోత్సవ సందర్భంగా అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా వీరికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## సంక్షేమ పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట/ప్రజాజ్యోతి :** నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలంలోని రాగంపేట,చెన్నారావుపేట మండలం అమీనాబాద్, నెక్కొండ మండలం బొల్లి కొండ గ్రామాలలో నాలుగు పథకాలను ప్రారంభించి పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమికి విత్తు కు ఎంత అనుబంధమో కాంగ్రెస్ కు రైతులకు అంత అనుబంధం ఉంది గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డిహారైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు విద్యుత్ బకాయిలను రద్దు చేశారు యూపీఎ హయాంలో మన్మోహన్ సింగ్,సోనియా గాంధీ దేశ వ్యాప్తంగాహా72 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశారు.ఆనాటి ప్రభుత్వంహా వ్యవసాయం అంటే దండుగ కాదు పండుగ అని నిరూపించారురైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేసి చూపించాం ఆగస్టు15న 22.50 లక్షల రైతులకుహా21 వేల కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణవిముక్తి చేశాం.మొదటి విడతహా రైతు భరోసా లో భాగంగాహాదాపు 7 వేల కోట్ల రూపాయలనురైతుల ఖాతాలో వేశాం దేశంలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా మొదటి యేడాదిలోనేహా 55,145 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాంవ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ తో పాటుహా50 లక్షలపేదల ఇళ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం తెలంగాణలో 50 లక్షల కుటుంబాలకు 500 రూపాయలకేమహిళలకుహాగ్యాస్ సిలిండర్ ఇస్తున్నాంఆడబిడ్డల ఉచిత ప్రయాణం కోసం ఇప్పటి వరకు ఆర్టీసీ కి 4000 కోట్లు ప్రభుత్వం చెల్లించింది గతంలో రైతు భరోసా సాయం 5000 రూపాయలు ఉంటే ఈ సారి ఎకరానికి యేడాదికి 12 వేల రూపాయలకు పెంచాం ప్రతి యేడాది 20 వేల కోట్ల రూపాయలనుహా70 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద




రైతులకు చెల్లిస్తాంఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని పేదలకు ప్రతి యేడాది 12 వేల రూపాయలనుహాచెల్లిస్తాం ఇందిరమ్మ ఇళ్లు అనగానే వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుకు వస్తారు 2004 నుంచి 2014 వరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం రాష్ట్రంలో కొత్తగాహా40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించాం రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యం ఇస్తాం రేషన్ కార్డు పేదవాడి గుర్తింపు గత పదేళ్లు గాహాకొత్త రేషన్ కార్డు లుహాఇవ్వలేదు గ్రామ సభ లు పెట్టి అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకున్నాం గత పదేళ్లలో ఎప్పుడైనా గ్రామాల్లో అధికారులనుహాచూశారా ప్రజలకు జవాబు దారి తనంగా ఉండాలనేహాఅధికారులనుహాగ్రామాలకు పంపించాం గ్రామసభల్లో హాఅక్కడక్కడ గందరగోళం సృష్టిస్తున్నారు కొంతమంది ని ఉసిగొల్పి చిల్లర మల్లర పంచాయతీ లుహా పెడుతున్నారు ప్రజలకు జవాబుదారీగా ఉంటాం వారి ప్రశ్నలకు సమాధానం ఇస్తాం చెప్పింది చేసి చూపిస్తాం సన్న వడ్ల కు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్హాఇచ్చాం ప్రతి లబ్దిదారుడికి మార్చి 31 నాటికి పథకాలన్నీ అమలు అవుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా అవసరాలకు అనుగుణంగా సంక్షేమాలు

**– ఒక్కొక్కటిగా ప్రజల్లోకి తీసుకెళ్తాం**

**– ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్**



**మరిపెడ,జనవరి26(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ అంటనే నమ్మకమని,పేద బడుగు బలహీన వర్గాల కోసం నాటి నుంచి నేటి వరకు ప్రత్యేక చట్టాలు రూపొందిస్తూ వారి అభ్యున్నతికి పాటు పాడుతున్న పార్టీ కాంగ్రెస్ అని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.ప్రజా పాలనలో భాగంగా ఆదివారం ప్రభుత్వం అందిస్తున్న నాలుగు సంక్షేమ పథకాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ ముఖ్యఅతిథిగా హాజరై క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష,మండల నాయకులు కోటవెంకట్ రెడ్డి,కొంపెల్లి సురేందర్ రెడ్డి,పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, మెంచు అశోక్,గుండగాని వెంకన్న, సోమన్న, షేక్ యాకుబ్ పాషా,యూత్ అధ్యక్షుడు నరేష్,సయ్యద్ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

వినూత్న రీతిలో ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

## ప్లాస్టిక్ బాటిల్లతో గ్రామపంచాయతీ ఆవరణలో భారతదేశ పటం అలంకరణ

**కమలాపురం పంచాయతీ కార్యదర్శి ఆలోచన**

**మంగపేట, జనవరి 26(ప్రజా జ్యోతి ):**



మంగపేట మండలం కమలాపురం గ్రామ పంచాయతీ లో ఆదివారం ఘనతంత్ర వేడుకలను గ్రామపంచాయతీ కార్యదర్శి కిషోర్ గ్రామపంచాయతీ ఆవరణలో ప్లాస్టిక్ బాటిల్లతో భారత దేశ చిత్రపటం చేసి అందరికి వినూత్నరీతిలో ఘనతంత్ర వేడుకలు నిర్వహించారు.ప్లాస్టిక్ నిర్మూలనలో భాగంగా ప్లాస్టిక్ బాటిల్లను సేకరించి వాటిని వివిధ రకాలుగా ఉప యోగించవచ్చని పలువురికి తెలియజేశారు.ఈ విధమైన ఆలోచన చేసిన గ్రామపంచాయతీ కార్యదర్శి ఆలోచనను పలువురు కొనియాడారు.అనంతరం పంచాయతీ కార్యదర్శి కిషోర్ జండా ఆవిష్కరణ చేశారు. గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ బండారి శంకర్ కు ఉత్తమ అవార్డు..!

**ఉత్తమ పోలీస్ గా ప్రశంసపత్రం అందజేసిన కలెక్టర్ సత్య శారదా**

**సంగెం,(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా సంగెం మండలం పోలీస్ బండారి శంకర్ కు ఉత్తమ అవార్డు వరించింది.ప్రతి యేడాది గణతంత్ర దినోత్సవ వేడుకలలో అధికారులకు ఉత్తమ అవార్డులు అందించడం ఆనవాయితీ.ఈ మేరకు ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందజేశారు.పోలీసు శాఖ తరుపున సంగెం పోలీస్ స్టేషన్ లో ఉత్తమ కానిస్టేబుల్ గా బండారి శంకర్ కుమార్, ఎంపికైన సందర్బంగా మండలంలో ఉన్న ప్రజాపతినిధిలు, యువత, స్థానిక జర్నలిస్టులు,శుభాకాంక్షలు తెలిపారు



# ఉత్తమ సేవలకు దక్కిన అరుదైన గౌరవం

**– ఉత్తమ అధికారులుగా ఎంపికై ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకుంటున్న అధికారులు ఎస్ఐ బి అశోక్, సబ్ సెంటర్ డాక్టర్ సంధ్య, కార్యదర్శి అనూష, ఏఎల్ఎం మహిపాల్**

**మొగుళ్లపల్లి జనవరి 26 ప్రజాజ్యోతి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో పలుశాఖల్లో.. వివిధ హొదాల్లో పని చేస్తున్న అధికారులు ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంతో వారిని గుర్తించిన ఉన్నతాధికారులు రిపబ్లిక్ డే జనవరి 26న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో భాగంగా వారిని ఘనంగా శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా వృత్తి ధర్మంలో నిరంతరం 24 గంటల పాటు ప్రజాసేవలో నిమగ్నమైన ఎస్ఐ బి అశోక్, విద్యుత్ శాఖ అసిస్టెంట్ లైన్ మెన్ మహిపాల్ రెడ్డి, వేములపల్లి సబ్ సెంటర్ డాక్టర్ సంధ్య, బంగ్లాపల్లి పంచాయతీ సెక్రెటరీ అనూష, లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు ప్రశంసా పత్రాలను అందించి..వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడారు. ఎంతో కష్టపడి చదివి..ఉన్నతమైన స్థానంలో ఉండి..మంచి సహృదయంతో..నిస్వార్ధంగా సేవ చేస్తూ..ప్రజల మనస్సును గెలుచుకున్న అధికారులు అరుదుగా ఉంటారని, వారే ఉన్నతమైన స్థానంలో నిలబడతారని ఎమ్మెల్యే గండ్ర, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కొనియాడారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులుగా ఎంపికై అవార్డులను స్వీకరించిన ఉత్తమ అధికారులను మండలంలోని ప్రజాప్రతినిధులు, తోటి ఉద్యోగులు అభినందిస్తున్నారు.







### ఉత్తమ అసిస్టెంట్ లైన్ మెన్ గా మహిపాల్ రెడ్డి

మండలంలోని విద్యుత్ శాఖ లో రంగాపూర్ అసిస్టెంట్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న పాతురి మహిపాల్ రెడ్డి ఉత్తమ సేవలు అందించడంతో వారిని గుర్తించిన ఉన్నాతాధికారులు రిపబ్లిక్ డే జనవరి 26 సందర్బంగా భూపాలపల్లిలో నిర్వహించిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు విద్యుత్ శాఖ ఎస్ సి మాల్చుర్ నాయక్ లు అసిస్టెంట్ లైన్ మెన్ మహిపాల్ రెడ్డి ని శాలువతో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ నిస్వార్ధంగా సేవ చేస్తూ.. ప్రజల మనసును గెలుచుకున్న అధికారులు అరుదుగా ఉంటారని వారే ఉన్నతమైన స్థానంలో నిలబడతారని ఆయన అన్నారు. ఉత్తమ ఎంప్లాయి అవార్డు అందుకున్న మహిపాల్ రెడ్డి ని విద్యుత్ శాఖ ఇంచార్జ ఏఈ సంజయ్ 327 జిల్లా నాయకులు మచ్చ సత్యం,టిఆర్వికేఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ నాయక్ విద్యుత్ శాఖ సిబ్బంది గ్రామస్థులు అభినందించారు.

### విద్యుత్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన ఇంచార్జ ఏ ఈ సంజయ్

మొగుళ్లపల్లి మండలంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని అన్ని విద్యుత్ ఉప కేంద్రాలలో ఘనతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇంచార్జ్ ఏఈ సంజయ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫోర్ మెన్ యాదగిరి, లైన్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ నాయక్ సుధాకర్ లైన్ మెన్ లు మచ్చ సత్యం అనిల్ శ్రీనివాస్ ఏ ఎల్ ఎం లు అన్ మ్యాన్డ్ కార్మికులు స్పాట్ బిల్డర్లు సబ్ స్టేషన్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

**రాయపర్తి, జనవరి 26,ప్రజా జ్యోతి.**

**గత పదేళ్ల బి .ఆర్ .ఎస్ ప్రభుత్వ పాలనలోఅభివృద్ధి శూన్యం.**

**ప్రజా ప్రభుత్వంలో అర్హులైన అందరికీ ప్రభుత్వ పథకాలు**

**రాయపర్తి మండలం,** మహబూబ్ నగర్ గ్రామంలో ఆదివారం ఏర్పాటుచేసిన ప్రజా పాలన గ్రామసభలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా,ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలను,తుది లబ్ధిదారుల ను ఎంపిక చేసి,అర్హులైన లబ్ధిదారులందరికీ మంజూరైనా పత్రాలను అందజేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, పథకాలను లాంఛనంగా ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి. ఈ సందర్భంగా గ్రామంలోని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు 146 మందికి మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే ఆత్మీయభరోస పథకానికి 06 గురు సభ్యులు ఎంపికయ్యారు, రేషన్ కార్డులు 102 మందికి మంజూరు పత్రాలను అందించారు. 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇల్లు తప్ప పేదలకు ఎలాంటి ఇండ్లు మంజూరు చేయలేదని అన్నారు. గతంలో గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేక పోయిందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఒక గ్రామం ఎంపిక చేసి, రాయపర్తి మండలంలోని మహబూబ్నగర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయడం జరిగింది, మిగతా అన్ని గ్రామాల్లో మార్చి 31 కల్లా పథకాల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.బి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విని అనంతరం పథకాల పంపిణీ ప్రారంభించారు.



## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలం వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి.మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,విద్యా సంస్థలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాజు కుమార్, పోలీసు స్టేషన్ లో ఎస్సై ఎల్.నరేష్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్,వెటర్నరీ హాస్పటల్ లో డాక్టర్ వల్లె రాజు యాదవ్,విజయ డైరీ లో మేనేజర్ రంగు స్రవంతి,వివిధ గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు,మాజీ సర్పంచ్లు జాతీయా జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.





## ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్తున్న వంగ అజయ్ కి శుభాకాంక్షలు తెలిపిన కోటగిరి సతీష్ గౌడ్

**టేకుమట్ల జనవరి 26 ప్రజాజ్యోతి న్యూస్:** మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వంగ శ్రీలత కుమారస్వామి దంపతుల చిన్న కుమారుడు వంగ అజయ్ పై చదువుల కొరకు లండన్ వెళ్తున్న సందర్భంగా రాఘవరెడ్డిపేట గ్రామం లో వారింటి వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ సట్ల కొమురయ్య,జిల్లా నాయకులు ధోంతుల శ్రీనివాస్,మండల నాయకులు,వంగ ప్రభాకర్,కోరే చందు,నూనేటి రమేష్,అల్లం ఓదెలు,నానవేణ రాజు,యువనాయకులు దాసరపు శ్రవణ్,రేణుకుంట్ల సుధాకర్,బండారి రామోహన్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టేకుమట్ల జనవరి 26 ప్రజాజ్యోతి న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టేకుమట్ల టౌన్ అధ్యక్షుడు పెరుమండ్ల క్రాంతిగౌడ్ మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చారిత్రాత్మక దినం స్వాతంత్ర్యం, సమానత్వం,సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రోత్సహిస్తోందని దేశం గర్వపడే పౌరులుగా,స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గౌరవించడం,దేశాన్ని మరింతబలంగా,ఐక్యంగా,శ్రేయస్సుగా నిర్మించడం మన బాధ్యత అని ఈరోజు ప్రజాస్వామ్య శక్తిని గుర్తు చేస్తూ,దేశాభివృద్ధికి కృషి చేయాలని మనకు ప్రేరణ ఇస్తుంది.మన గణతంత్ర లక్ష్యాలను గౌరవించాలని,మండల ప్రజలకు ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,వివిధ వార్డుల ఇన్చార్జ్ లు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా రెపరెపలాడిన మువెన్నెల పతాకం

**టేకుమట్ల జనవరి 26 ప్రజాజ్యోతి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండలకేంద్రంలో ని పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సుధాకర్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ విజయలక్ష్మి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పనస అనిత గీతలాపన చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి జాతీయ జెండాను ఆవిష్కరించారు.బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జాతీయ జెండాను మండల టౌన్ అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు మండల వ్యాప్తంగా రెపరెపలాడిన మువెన్నెల పథకం అనంతరం వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు చేసిన పోరాట ఫలితమే ఈరోజు మనము గణతంత్ర దినోత్సవం వేడుకలు చేసుకోవడం జరిగిందని 1947 ఆగస్టు 15వ తేదీన భారతదేశంలో స్వతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు 76వ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తాసిల్దార్ సిబ్బంది ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది ఆయా రాజకీయ పార్టీల మండల నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమానికి దిక్సూచి తెలంగాణ

– అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
–ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుంది
–లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత
–ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు నిరంతర ప్రక్రియ
–రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులను ప్రారంభించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**మొగుళ్ళపల్లి జనవరి 26 ప్రజాజ్యోతి:** సంక్షేమానికి చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని అంకుషాపురం గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను ఆయన అర్హులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంకుషాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రజలందరికి 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు లాంటి నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేస్తామన్నారు. ప్రజలు ఆశీర్వదించి ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరకాలంలోనే ఆరు గ్యారెంటీలు అమలు చేశామని , ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోయినప్పటికీ, పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. 22 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశామని, సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద 12 వేల రూపాయలు పెట్టుబడి సాయం నేటి నుండి ఇస్తున్నామన్నారు. భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదల ఇండ్ల నిర్మాణానికి దశల వారిగా 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. గత పదేండ్లుగా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, వాటిని పరిశీలన చేసి అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు. అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులని గుర్తించాలని సూచించారు. అందరికి సంక్షేమ పథకాలను అమలు చేయుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని క్యాబినెట్ నిరంతరం కృషితో సంక్షేమ పథకాలు చివరి వ్యక్తి వరకు చేరే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయాలకు సంబంధం లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 55 వేల ఉద్యోగాల నియామకం చేపట్టినట్లు తెలిపారు. ప్రజలందరి ఆశీర్వాదంతో 13 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం నేడు ఒకే రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పథకాలు ప్రారంభించటం శుభపరిణామని, ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నామని తెలిపారు. పేదవానికి పదేండ్ల క్రితం పక్కా ఇళ్ళు నిర్మించామని, మళ్లీ ఇప్పుడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవానికి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని, లబ్ధిదారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు లాంటి పథకాలు మంజూరు చేస్తామని ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. అర్హులైన చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు ఇస్తామని తెలిపారు. అనంతరం అంకుషాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మంజూరు అయిన లబ్ధిదారులకు ఆయన మంజూరు ప్రతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, మండల స్పెషల్ అధికారి సునీత, తహసిల్దార్ సునీత, ఎంపీడీవో హుస్సేన్, ఏపిఒ అలీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోలినేని లింగారావు, ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, తక్కల్లపల్లి రాజు, క్యాతరాజు లింగమూర్తి, పడిదల ప్రకాష్ రావు, కెతిపల్లి తిరుపతిరెడ్డి, ఏలేటి శివారెడ్డి, నల్ల లింగారెడ్డి, నరహరి బక్కిరెడ్డి, ఆర్ ఐ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పొన్నాల విజేందర్ రెడ్డి, యార అజయ్ రెడ్డి, మెరుగు సురేష్ గౌడ్, క్యాతరాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులకే ప్రభుత్వ పథకాలు

**అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పతకాలు**
**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**టేకుమట్ల జనవరి 26 ప్రజాజ్యోతి న్యూస్ :** రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డులను ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, సంక్షేమానికి చిరునామాగా తెలంగాణ రాష్ట్రం నిలుస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఆదివారం టేకుమట్ల మండలం కేంద్రం లోని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అర్హులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు ఇచ్చిన మాట మేరకు రైతు భరోసా, ఇందిరమ్మఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు వంటి నాలుగు ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు ప్రారంభించటం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందచేస్తామని ఆయన తెలిపారు.ప్రజల ఆశీర్వదించి ఎన్నుకున్న ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన సంవత్సరకాలం లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేశామని , ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోయినా పేదల జీవితాలలో వెలుగులు నింపటానికి దశల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.22 వేల కోట్లతో రైతులకి రుణమాఫీ చేశామని, సాగు చేయు ప్రతి ఎకరానికి రైతు భరోసా కింద12 వేలు పెట్టుబడి సాయం నేటి నుండి ఇస్తున్నామని అన్నారు.భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరబోతుందని, అర్హులైన నిరుపేదలకు ఇండ్ల



నిర్మాణానికి దశలు వారిగా 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గత పదేండ్లుగా ఇవ్వని రేషన్ కార్డులు మీరు ఎన్నుకున్న ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు నిరంతరం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, పరిశీలన చేసి అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందజేస్తామని తెలిపారు.అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులని గుర్తించాలని సూచించారు. రాష్ట్రరాజకీయాలకు సంబంధం లేకుండా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల స్పెషల్ అధికారి శైలజ, తహసిల్దార్ విజయలక్ష్మి, అగ్రికల్చర్ ఆఫీసర్ కళ్యాణి,ఆర్ఐ సంతోష్ బాబు,చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,దొంతుల శ్రీనివాస్,కత్తి సంపత్ గౌడ్,ఓరం సమ్మయ్య,తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,వైనాల రవీందర్,నాంపల్లి వీరేశం,దాసరపు సదానందం,శాస్త్రాల కిరణ్,మాదం కొమురయ్య,గట్టయ్య,చిరంజీవి,నరేష్,క్రాంతి గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలుగూరి అనిల్,కిరణ్ రావు,గునిగంటి మహేందర్,రాజేందర్,తదితరులు పాలుగోన్నారు.



## టేకుమట్ల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**టేకుమట్ల జనవరి 26 ప్రజాజ్యోతి న్యూస్ :** మండల కేంద్రంలో టేకుమట్ల ప్రెస్ క్లబ్ లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు బొంగోని నరేష్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి సంతోష్ గౌడ్,బొంగోని తిరుపతి, ఉపాధ్యక్షులు, అంబుల కుమార్, ఆకునూరి సతీష్, కన్నూరి రమేష్, సుంకరపల్లి దేవేందర్, దొడ్డ వినయ్,కూకట్ల దేవేందర్,కొయ్యడ సురేందర్, పోశాల నరేష్,మెరుగు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సబ్ ఇన్స్పెక్టర్అవార్డు అందుకున్న రేఖ అశోక్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 26** గణపురం పోలీస్ స్టేషన్ లో %నా% విధులు నిర్వహిస్తున్న రేఖ అశోక్ గారికి గనతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సబ్ ఇన్స్పెక్టర్ గా ఎన్నికావ్వగా జిల్లా కలెక్టర్ ఎస్పి ఎమ్మెల్యే గార్ల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది ఈసందర్భంగా తోటి సిబ్బంది రేఖ అశోక్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.



## ఉత్తమ రేడియోగ్రాఫర్ అవార్డు అందుకున్న వెంకట రాజేశ్వర్

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,జనవరి 26.**
భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ రేడియోగ్రాఫర్ వెంకట రాజేశ్వర్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ రేడియోగ్రాఫర్ గా ఎన్నికవ్వగా, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే గార్ల చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తోటి ఉద్యోగస్తులు, సిబ్బంది రాజేశ్వర్ కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



# ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబరాలు

**మహాముత్తారం,జనవరి 26. ప్రజాజ్యోతీ**

మండలంలోని ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. ముందుగా విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామంలోని పురవీధుల గుండా జెండాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు." జై బోలో గణతంత్ర భారత్ కి జై" భారత్ మాతాకీ జై, అమ్రహే అమర్ రహే అంబేత్కర్, జై జవాన్ జై కిసాన్ అంటూ ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామం ముఖ్య కూడలి వద్ద వివిధ జండాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా 76 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా గణ తంత్ర వేడుకలు ఘనంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని ఆనాటి మహా నీయుల కృషి ఫలితమే ఈరోజు గణతంత్ర దినోత్సవం అని అన్నారు. విద్యార్థులు దేశ భక్తి ను కలిగి ఉండాలని రాజ్యాంగ రచనలో అంబేత్కర్ తదితరులు ఎన్నో రాత్రులు శ్రమించి రాజ్యాంగం రాశారని,దానిని కాపాడుకోవాలని వారి సేవలను నిత్యం స్మరించి వారి అడుగుజాడలలో పయనించి భారత దేశాన్ని ప్రపంచంలో గొప్ప దేశంగా నిలపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లక్ష్మి మాజీ సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ మాజీ ఎంపీటీసీ రాధా రాజ్యయ్య అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బోనాల సమత, వీ .ఓ రజిత,యువజన నాయకులు పుట్టపాక వీర



స్వామి,బోనాల సంతోష్, తమ్మడి దేవేందర్,దూలం శంకరయ్య, మరియు పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్, అనిల్ నాయక్ సకరం నాయక్, కామిడీ సతీష్ రెడ్డి,పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి,వెంకటేష్,సి.ఆర్.పి బాపూ తదితరులు పాల్గొనగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో జరిగిన జెండా పండుగలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.గీతా రెడ్డి జెండావిష్కరణ చేశారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపంగి సదయ్య ,నాగరాజు,రాజు తదితరులు పాల్గొన్నారు.ఉన్నత పాఠశాల విద్యార్థినులు తమ ధరించిన చీరలలో త్రివర్ణ పతాకం అమరేలా ధరించి అందర్నీ ఆకర్షణ గా నిలిచారు. పాఠశాల మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు సత్యమ్మ,సమ్మక్క, చిట్టెమ్మ స్వీట్స్ స్వయంగా తయారు చేసి విద్యార్థులకు గ్రామ పెద్దలకు ప్రజలకు అందజేశారు.అనంతరం పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.



## 8 వ వార్డులో జెండా ఎగరవేసిన పిప్పాల రాజేందర్

**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి, జనవరి 26.**

ఆదివారం రోజున 8 వ వార్డ్ జవహర్ నగర్ కాలనీ యూత్ అధ్యక్షుడు చల్లగురుగుల సురేష్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ చేతుల మీదగా జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో 8 మరియు27వ వార్డ్ జవహర్ నగర్ కాలనీ ప్రజలు మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## భావోద్వేగాలతో మున్సిపల్ కౌన్సిల్ వీడ్కోలు

**అభివృద్ధి చేయలేకపోయాం అసంతృప్తి బాధతో వెళ్తున్నాం**

**డోర్నకల్ జనవరి 26 (ప్రజాజ్యోతి)..** ప్రజలకు జవాబుదారీగా బాధ్యతలు నిర్వర్తించి, సంతృప్తితో కొందరు కౌన్సిల్ సభ్యులు, అసంతృప్తితో మరి కొందరు వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ పాలకమండలి పదవి కాలం ముగిస్తున్న నేపథ్యంలో డోర్నకల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ సభ్యులకు కమిషనర్ వెంకటస్వామి అధ్యక్షతన ఆదివారం వీడ్కోలు సన్మాన సమావేశాన్ని నిర్వహించారు.ప్రజలకు పూర్తిస్థాయి సేవలు అందించలేకపోయామని ఆవేదన చెందారు.నిధుల వినియోగం,అభివృద్ధిలో విఫలం చెందామని,ప్రజలు తమను క్షమించాలని పలువురు కౌన్సిలర్లు కోరారు.ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాల్లో ప్రజలకు తమ వంతు సేవలు అందించమని, వారికి సహాయ సహకారాలు అందించిన అధికారులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న,వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డ్ కౌన్సిలర్లు కొండేటి



హేమచంద్రశేఖర్ ,బసికా అశోక్,బోడ అమలహరి,జర్పుల వీరన్న,తేజావత్ సంధ్యరమేష్, కందుల అరుణమధు,శీలం భాగ్యలక్ష్మి శ్రీనివాస్, బురగలశరత్, కాలా సురేందర్ జైన్,కొత్త రాధికవీరన్న,పోటు జనార్ధన్ ,పర్వీన్ సుల్తానా సలీం కాలా మౌనిక యశోదర్ జైన్, కో ఆప్షన్ మెంబర్లు మారబోయిన రామ భద్రం,పచ్చిపాల మల్లికాంబ శ్రీనివాస్,ఎస్.కె అజిత్ మియా,ముగ్ధం ప్రతాప్ డోరిత. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కాలా సుమర్ జైన్, మాజీ సర్పంచ్ మాద లావణ్య శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హరికృష్ణ, ఖాదర్ బాబా, మాజీ ఎంపీటీసీ లు భూక్యా శ్రీనివాస్, బానోత్ శంకర్ నాయక్,ఫరీద్, మల్లం అనిల్, సత్తిరెడ్డి, మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవ యూత్ ఆర్థిక సాయం




**మహాముత్తారం,జనవరి 26. ప్రజాజ్యోతీ:** మండలంలోని మీనాజీపేట గ్రామానికి చెందిన తులసగారి తిరుపతి కుమారుడు దేవన్స్(2) ఆక్సిజన్ లెవెల్స్ డౌన్ అయ్యి హైదరాబాదులో లిటిల్ స్టార్ చిల్డ్రన్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడు.ఆదివారం యమాన్ పల్లి సామాజిక సేవ యూత్ సభ్యులు దేవాన్స్కి 5000 ఆర్థిక సాయం చేశారు.ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని సామాజిక సేవ యూత్ సభ్యులు కోరారు.

## పిల్లలపై మానవత్వం చాటిన ఆయా

**అంగన్వాడి ఆయాకు ఉత్తమ ప్రశంస పత్రం**

**డోర్నకల్ జనవరి 26 (ప్రజాజ్యోతి)...** డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ సెక్టార్ ఐసిడిసి ప్రాజెక్టు దుబ్బతండ గ్రామ అంగన్వాడి హెల్పర్, అజ్మీర నాగమణికి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఆయాగా ఎంపికై జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,ఎమ్మెల్యే మురళి నాయక్,చేతుల మీదుగా ప్రశంస పత్రం పొందారు.. ఈ సందర్భంగా అంగన్వాడి హెల్పర్, అజ్మీర నాగమణి మాట్లాడుతూ నా సేవను గుర్తించి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం చాలా



సంతోషంగా ఉందని తెలిపారు ఈ అవకాశం కల్పించిన సూపర్వైజర్ శారద కి ప్రత్యేక ధన్యవాదాలు..

## పోయింది అధికారం మాత్రమే అభిమానం కాదు : కత్తెరసాల విద్యాసాగర్

**డోర్నకల్ జనవరి 26 (ప్రజాజ్యోతి)....** పోయింది అధికారం మాత్రమేనని, బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదని కత్తెరసాలావిద్యాసాగర్ వారు తెలిపారు. ఆదివారం డోర్నకల్ పట్టణంలో జైన్ భవన్ లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు డోర్నకల్ మున్సిపల్ పాలకవర్గాల వీడ్కోలు ఆత్మీయ సమ్మేళనంలో కౌన్సిలర్లతో పాటుగా మాజీ ఎంపీపీ డిఎస్ బాలునాయక్ ను కూడా పూలదండలతో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మానుకోట మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూబీఆర్ఎస్ హయాంలో తెలంగాణ రాష్టం అభివృద్ధి పరంగా దేశంలోనే అగ్రగామికగా నిలిచిందన్నారు. కేసీఆర్ నేతృత్వంలో ప్రతి పల్లె నుండి పట్టణం వరకు ప్రణాళిక బద్దంగా నిధులు సమకూర్చుకొని అభివృద్ధి చేశారన్నారు ఒకప్పుడు బల్దియా అనగానే ఏ పని సక్రమంగా జరగదని ఆఫొహ ఉండేదని కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రతి మున్సిపాలిటీ ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లారన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం రాష్ట్రంలోని గ్రామాల, మున్సిపాలిటీల పనితీరుకు అవార్డులు ఇచ్చిందన్నారు. పాలకవర్గాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పని చేశారని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డ్ కౌన్సిలర్లు కొండేటి హేమచంద్రశేఖర్, తేజావత్ సంధ్య రమేష్, పోటు జనార్ధన్, కొత్త రాధిక వీరన్న, కందుల అరుణ మధు, కాల మౌనిక యశోదర్ జైన్, శరత్, కో ఆప్షన్ మెంబర్ లు అజిత్ మియా,మారబోయిన రాంబద్రం,పచ్చిపాల మల్లికాంబ, మాజీ ఎంపీపీ డిఎస్ బాలు నాయక్, సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చంటి, గౌస్ పాషా, బంధం రవి, పాల్గొన్నారు



## వెంకటాపూర్ మండలంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఉదయం 8 గంటలకు ఎస్సై జక్కుల సతీష్, మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 8-30 గంటలకు ఎంపిడిఓ మూడ్ రాజు,మండల తహశీల్దార్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు మండల తహశీల్దార్ గిరిబాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల ప్రజలకు 76 గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా వెంకటాపూర్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ శాఖ ఏఈ జాతీయ జెండాను ఆవిష్కరించారు. సబ్ ఇంజనీర్ సాంబరాజు, ఎస్ఎల్ఐ గుర్రం ఉదయ భాస్కర్, లైన్ మెన్ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వివిధ రంగాలలో రాణిస్తూ ఉత్తమ పురస్కారాలు అందుకున్న ముల్కనూర్ వాసులు

**భీమదేవరపల్లి జనవరి 26 ప్రజా జ్యోతి....** వివిధ రంగాలలో రాణించిన అధికారులకు ఉత్తమ పురస్కారాల అవార్డులను అందజేశారు. ఆదివారం 26వ జనవరి పురస్కరించుకొని మండలంలోని వివిధ రంగాలలో రాణిస్తున్న ఉద్యోగస్తులు 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయా శాఖలలో ఉత్తమ పురస్కారాలు అందుకొని రాణిస్తున్నారు. భీమదేవరపల్లి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ , వంగర పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కూన యాదగిరి, అంగన్వాడీ టీచర్ చుంచు రజిత హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సిపి అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా అవార్డు అందుకోగా, ముల్కనూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు కరీంనగర్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చైల్డ్ వెల్ఫేర్ విభాగం నుండి మాడుగుల రమేష్, విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ రమేష్ బాబు చేతుల మీదుగా అలిగి రెడ్డి వెంకటరాజిరెడ్డి



ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. గ్రామానికి చెందిన నలుగురికి ఒకేసారి వివిధ రంగాలలో ఉత్తమ పురస్కారాలు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలగా తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలి

**కావేరి సీడ్ అధినేత గండవరం భాస్కరరావు**
**గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం**

**భీమదేవరపల్లి,జనవరి 26 ప్రజా జ్యోతి....** గట్ల నరసింగాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను రాష్ట్రంలో ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలని కావేరి సీడ్ అధినేత గుండవరం భాస్కరరావు అన్నారు. ఆదివారం 76 గణతంత్ర వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆవధానుల భాగ్యలక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తాను సహాయ సహకారాలు అందిస్తారని ఈ సందర్భంగా అన్నారు. పిల్లలు ఆంగ్ల భాషలో చేసిన ఉపన్యాసాలను ఆయనకు ఆనందాన్నిచ్చాయని అన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులు చేసిన నృత్యాలు, పాటలు పలువురుని అలరించాయి.



క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు కావేరి సీడ్ అధినేత గుండవరం భాస్కరరావు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు మాజీ గ్రామంలోని నాయకులు, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే గణతంత్ర దినోత్సవం

**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**పాలకుర్తి జనవరి 26( ప్రజా జ్యోతి)** భారత దేశ స్వతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే76వ గణతంత్ర దినోత్సవం లో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింద న్నారు..మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం 76 వ గణతంత్ర వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భారత దేశం ప్రజాస్వామ్య దేశమని స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలతో గణతంత్ర దినోత్సవం అని మన దేశం సాధించిన ప్రగతి మన సాంస్కృతిక విలువలను రక్షించుకోవాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు తన బాధ్యతలను గుర్తించుకుని దేశ నిర్మాణంలో భాగస్వామి కావాలని కోరారు. స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య ప్రభావం



భారత గణతంత్ర దినోత్సవం దేశ గొప్పతనాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.దేశం అన్ని రంగాలలో విజయాలను సాధించిందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఐక్యతతో దేశ అభి వృద్ధికి పాటుపడాలని, యువత దేశభక్తి భావం పెంపొందించడం అవసరమని తెలిపారు. గణతంత్ర వేడుకలు తహసిల్దార్, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, గ్రామపంచాయతీ, సోషల్ వెల్ఫేర్, కస్తూరిబా గాంధీ, అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేయడం జరిగినది.ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు,అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు..

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**భీమదేవరపల్లి జనవరి 26 ప్రజా జ్యోతి...** గణతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ సునీత రాణి, ఎస్సైలు సాయిబాబు, వంగర ఎస్సై దివ్య, ఏపీఎం దేవానంద్, సిడిపిఒ స్వరూప, ముల్కనూర్ సహకార గ్రామీణ సొసైటీలో అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, జనరల్ మేనేజర్ మార్పాటి రామ్ రెడ్డి, కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో కార్యనిర్వాహణాధికారి పి కిషన్ రావు, అర్చకులు, సిబ్బంది, ముల్కనూర్ ఉన్నత పాఠశాలలో పోలేని రవి ప్రకాష్, జాతీయ జెండా ఎగురవేశారు. ములుకనూర్, ముత్తారం, కొత్తకొండ, చంటయ్యపల్లి, ముస్తఫాపూర్, వంగర, గట్లనర్సింగాపూర్, గాంధీనగర్, రాంనగర్, కొత్తపల్లి, బొల్లోనిపల్లి, రత్నగిరి, వీర్లగడ్డ తండా, విశ్వనాథ కాలనీ, కొప్పూర్, మాణిక్యాపూర్, గొల్లపల్లి తదితర గ్రామాలలో ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామాల నాయకులు, ప్రజలు జాతీయ జెండాలు ఎగురవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలు నిర్వహించి బహుమతులు ఇచ్చారు. **కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...** 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో ములుకనూర్ అంబేద్కర్ చౌరస్తాలో 76 వ, గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, పిడిశెట్టి కనకయ్య, బొజ్జపురి అశోక్ ముఖర్జీ, ఊస కోయిల ప్రకాష్,ఆదరి రవీందర్, కొలుగురి రాజు,సీనియర్ నాయకులు, మహిళ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో...** భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముల్కనూర్ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్, మ్యకల రాజు, ఉసకోయిల కిషన్, పొడిటి భిక్షపతి, బొజ్జపురి పృథ్వీరాజ్, అంభీర్ కవిత, దొంగల వేణు, అయిత సాయి తేజ, దొంగల రాణా ప్రతాప్, బండారి కరుణాకర్, లక్కిరెడ్డి మల్లారెడ్డి, అలుగు భాస్కర్, గుండేటి శ్రీధర్, మార్పాటి కరుణాకర్ రెడ్డి, చిర్ర రాజు, బొమ్మిశెట్టి కుమార్, పాల్గొన్నారు.





# ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ క్యాలెండర్ ను ఆదివారం పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. జర్నలిస్టు వృత్తిలో ట్రైబల్ జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని,ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ట్రైబల్ జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లాఅధ్యక్షుడు బానోత్ వెంకన్న, గౌరవాధ్యక్షుడు,భూక్యా సునీల్, కార్యదర్శి ఎం.శరత్,సహాయ కార్యదర్శి పి.సునీల్,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వరంగల్ సిటీ, జనవరి 26 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేటలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోలుగొడ్డు సారయ్య ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రూ బొడ్రాయి సెంటర్ లో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణ చందర్, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ, పిఏసిఎస్ చైర్మన్ కెడల జనార్దన్, డివిజన్ ప్రెసిడెంట్ ఎలుగు సాంబేశం, జిల్లా మహిళా నాయకురాలు మంతెన సునీత, రావుల బాలరాజు, కత్తి సాంబేష్, విలసాగరం శ్రీనివాస్ చిన్న, బోలుగొడ్డు అనిల్, మునుకుంట్ల చంద్రమౌళి, వనం వేణు, జీనుక రమేష్, శంకేశి అనిల్, కంచ మల్లయ్య, ఆటో యూనియన్ నాయకులు, స్థానికులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పునాదులు పడ్డ చారిత్రాత్మక దినం

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి,**

**శాయంపేట జనవరి 26 ప్రజా జ్యోతి :** జనవరి 26న ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యానికి పునాదులు పడ్డ చారిత్రాత్మకమైన దినమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం రిపబ్లిక్ డే సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకుని సంబురాలు చేసుకున్నారు. ఈ వేడుకలలో మాజీ జడ్పీటీసీ చక్రపాణి, పరకాలఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ రవీందర్, నాయకులు చిందం రవి, రవిపాల్, క్రిష్ణమూర్తి, హైదర్, ప్రకాష్ రెడ్డి, రాజేందర్, రాజు, రఫీ, బాసాని రవి, పత్తి శ్రీను, వీరన్న, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**మందకృష్ణకు పద్మశ్రీ ప్రకటనపై హర్షం వ్యక్తం**
**సంబరాలు జరిపిన అంబేద్కర్, ఎమ్మార్పీఎస్ సంఘాల నేతలు**
**పద్మశ్రీ ప్రకటనపై కేంద్ర ప్రభుత్వం కృతజ్ఞతలు వెల్లువ**
**ఎస్సీ వర్గీకరణ సాధన కోసం పని చేయాలి:అంకిల్ల రాజు**



**కమలాపూర్ జనవరి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** దక్షిణాది రాష్ట్రాల్లో వెలివేయబడ్డ నిమ్న జాతుల అభివృద్ధి కోసం 30 సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణ ధ్యేయంగా ముందుకు సాగి యావత్ జాతి గర్వించే విధంగా దళిత జాతి మహానేత మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ కూడలి వద్ద అంబేద్కర్ సంఘం నేతలు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో వర్షం వ్యక్తం చేస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. అనంతరం టపాసులు కాల్చి ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ మాట్లాడుతూ.. ప్రజా సేవలో ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ 30 సంవత్సరాల నిరంతర పోరాటానికి ప్రత్యేక పద్మశ్రీ అవార్డు అని, మందకృష్ణ మాదిగ చేసిన సామాజిక సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ బిరుదులు ప్రకటించడం యావత్ దళిత జాతికి గర్వ కారణమని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తూ, వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఎదిరించి చిన్న పిల్లలకి ఉచిత గుండె ఆపరేషన్ చేయించాలని డిమాండ్ చేసి సఫలం అయ్యారని, ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం పోరాటం చేసి 30 సంవత్సరాల మడమ తిప్పని నాయకత్వానికి దేశ ప్రధాని మోడీ మురిసిపోయి మంద కృష్ణ మాదిగకు తన చిన్న తమ్ముడని బిరుదు ఇచ్చే గొప్ప స్థాయికి మందా కృష్ణ మాదిగ ఎదిగి జాతి అభివృద్ధికి పని చేస్తున్నారని అలాంటి మహావ్యక్తి దళిత జాతిలో ఉండడం మా గర్వకారణమని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ సాధనం కోసం మాదిగ, మాదిగ ఉప కులాలు పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, మాజీ సర్పంచ్ గుండెపు చరణ్ పటేల్, డాక్టర్ మౌటమ్ కుమారస్వామి,బొల్లం రాజిరెడ్డి,మాజీ ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు, అంబేద్కర్ సంఘం నేతలు పుల్ల కొమురయ్య,పుల్ల శ్రీనివాస్, ఆకునూరి సాంబయ్య,పుల్ల శోభన్ బాబు,మాట్ల రాజు, పుల్ల ఐలయ్య, పుల్ల రామస్వామి,మాట్ల ఐలయ్య,ఎంఎస్పి నేతలు చిలువేరు సంపత్,శనిగరపు రవీందర్,రాజ్ కుమార్, ఎమ్మార్పీఎస్ నేతలు నదునూరి ప్రసాద్, చిలువేరు రవి, ఎలుకటి అనిల్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా, గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శాయంపేట జనవరి 26 ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని 24 గ్రామాలలో ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సత్యనారాయణ, పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ రంజిత్ రావు, ఎస్సై పరమేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఫణి చంద్ర, పిహెచ్సిలో డాక్టర్ సాయి కృష్ణ, పశు వైద్యశాలలో డాక్టర్ సునీల్ గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్**




**కమలాపూర్ జనవరి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ హాజరై పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశంలో దృఢ,అద్రుడ రాజ్యాంగం ద్వారా ప్రపంచానికి రాజ్యాంగ పటిష్టత్వాన్ని చూపించి ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్ఞానానికి ప్రతీక భారత దేశ రాజ్యాంగమని గుర్తు చేశారు. దేశంలోని ప్రతి వ్యక్తి దేశ అభివృద్ధి కోసం పని చేసి భరతమాత రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు భోగి బిక్షపతి, చెరుపెల్లి రతన్, ఇనుగాల రత్నాకర్, జక్కుల రమేష్ మహంకాళి, తాడెం రాజేందర్, బండి సంపత్, బోయిని సుభాష్, వరి కోల్ రాజేందర్, బండి రవీందర్, తోట జయశంకర్, అను మూల రాజు, సంజయ్, పులి సాంబయ్య, గుర్రం సురేష్, తోట రాంప్రసాద్, నరిగే ఓదెలు, సదానందం, సుమంత్ కుమార్, పాక రాజ్ కుమార్, రాజేందర్, బోయిన బిక్షపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు పుష్కారి రాంబాబు, బండి సురేష్, బుర్ర కుమారస్వామి, రాణా ప్రతాప్, రావుల ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల కమిటీ నియామకం

**బీసీల ఐక్యత కోసం పని చేయాలి: కత్తి రమేష్**
**బీసీల రాజ్యాధికారం అధ్యయనం:ఎడ్ల వెంకటేశ్వర్లు**



**కమలాపూర్ జనవరి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్రంలోని బీసీలు ఐక్యతగా ఉమ్మడి పోరాటం చేసి రాజ్యాధికార సాధన కోసం పనిచేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కమలాపూర్ మండల్ అధ్యక్షులు కత్తి రమేష్ గౌడ్ అన్నారు. కమలాపూర్ పట్టణ అధ్యక్షుడు ఎడ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ ఆదేశానుసారం కమలాపూర్ మండల కమిటీని పూర్తిస్థాయిలో నియమించారు. మండల గౌరవ సలహాదారుగా పోరండ్ల రమేష్, అర్వపల్లి సామ్రాజ్యం, డాక్టర్ మౌటం కుమారస్వామి, సంఘని సాంబయ్య, జక్కుల సదయ్య, ఉపాధ్యక్షులుగా శివరాత్రి తిరుపతి, కంది రాంబాబు, బండి రాకేష్ ప్రధాన కార్యదర్శిగా బుర్ర కరుణాకర్, కార్యదర్శులుగా మామిడి శెట్టి శేఖర్, జక్కుల మహంకాళి రమేష్, సహాయ కార్యదర్శులుగా మామిడాల అశోక్, దర్మల ప్రతాప్, కోశాధికారిగా పోతార వేణి రాజ్ కుమార్, ప్రచార కార్యదర్శిగా అట్ల చంద్రమౌళి ఎన్నికైనట్లు కత్తి రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీలు ఏకమై హక్కుల సాధన కోసం పోరాటం చేసి బీసీ రిజర్వేషన్, బహుజన రాజ్యాధికారం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**శాయంపేట జనవరి 26 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు 76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ జెండా ను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015 న తొలిసారి రాజ్యాంగా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించింది అన్నారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గౌరవార్థం పంచతీర్థల అభివృద్ధిలో పటు పేదలు, అణగారిన వర్గాల,సంక్షేమం కోసం అనేక పథకాల ద్వారా అనేక కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి. రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా మోదీ రాజ్యాంగ వర్తమానానికి మరియు భవిష్యత్ కు మార్గదర్శి నేడు ప్రతి పౌరుడి ఏకైక లక్ష్యం అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మిచడమే అని కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంవత్సరాలు అధికారంలో ఉంటూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి భారతరత్న అవార్డు ఇవ్వలేకపోవడం దురదృష్టకరం అన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి గారి నేతృత్వంలో బిజెపి అధికారంలోకి వచ్చాక భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగింది అన్నారు. పార్లమెంటులో భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో భారత రాజ్యాంగాన్ని వారికి అనుగుణంగా 75 సవరణలు చేయడం జరిగింది కానీ భారతీయ జనతా పార్టీ మాత్రం భారత రాజ్యాంగంలో భారతదేశ అభివృద్ధికై ఎనిమిది మాత్రమే సవరణలు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు , యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపెల్లి శ్రీకాంత్, సీనియర్ నాయకులు గంగుల రమణారెడ్డి, బాసని విద్యాసాగర్, బత్తుల రవి, కోమటి రాజశేఖర్,మేకల సుమన్,,బూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, బాసాని నవీన్, మునుకుంట్ల చంద్రమౌళి, బత్తుల రాజేష్, మోరే రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటిని సన్మానించిన రాజభద్రయ్య

**హసన్ పర్తి,జనవరి-26(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ, సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మంత్రి శ్రీనివాస్ రెడ్డికి పూల బోకే అందించి, శాలువాతో సత్కరించారు. హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామంలో రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాల అమలు కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు,కాంగ్రెస్ పార్టీ గూర్చి రాజభద్రయ్య మంత్రి పొంగులేటితో చర్చించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇప్పించుటకు సహకరించాలని మంత్రి పొంగులేటిని కోరారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రెవెన్యూ గృహ నిర్మాణాల, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి శ్రీమతి కొండా సురేఖ, హనుమకొండ ఎంపీ శ్రీమతి కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే నాగరాజు, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి హాజరైనారు. **స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ:** విలీన గ్రామాలు చాలా ఉన్నాయని దళిత కుటుంబాలు ఎక్కువ ఉన్న క్రమంలో ఇందిరమ్మ ఇల్లు మరో 1500 కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. పెంబర్తి గ్రామ వేదికగా జరిగిన కార్యక్రమంలో మా నియోజవర్గానికి మరింత నిధులు వస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రం లోనే పేదలను,రైతులను,కాపాడుకుంటుంది అన్నారు....

**మంత్రి కొండా సురేఖ గారు మాట్లాడుతూ:** కాంగ్రెస్ ప్రభుత్వము మాటల ప్రభుత్వం కాదని మరోసారి నిరూపిస్తూ నేడు నాలుగు పథకాలు ఎంపిక చేసుకొని అర్హులైన వారికి పారదర్శకంగా ఈ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు అన్నారు... గౌరవ సిఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వము అందులో ఉన్నటువంటి మంత్రులు అసాధ్యాలను సుసాధ్యం చేస్తూ ముందుకు నడుస్తున్నారు అని మీ దీవెనలు మాకు అవసరం. ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తూ ముందుకు వెళుతుందన్నారు.

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో ప్రజలను పూర్తిగా మరిచిపోయి, పాలన మర్చిపోయి కేవలం వాళ్ళు స్వతహాగా డబ్బు సంపాదించేటువంటి కార్యక్రమమే గత ప్రభుత్వం పెట్టుకుంది అని సోనియా గాంధీ,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఎలక్షన్ల ముందు మన తెలంగాణ రాష్ట్రానికి వచ్చి ఏవైతే హామీలు ఇచ్చి ఆరు పథకాలు మేము అమలు చేస్తామని చెప్పారు ముఖ్యంగా ఇవి కూడా ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పి మరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేకంగా ఒక సమావేశ ఏర్పాటు చేసి ఈ నాలుగు పథకాలను ఏ విధంగా అమలు చేయాలి అని ఒక లక్ష్యం పెట్టుకుని దశాదిశా నిర్దేశం చేసి మీ గ్రామాల్లోకి కొంత మందిని పంపించి ఇందిరమ్మ కమిటీ అర్హులైన ప్రతి ఒక్కరి పేరును కూడా ఈరోజు ఎంపిక చేసి అందరికీ కూడా ఈ యొక్క పథకాలు అందే విధంగా మరి చర్యలు తీసుకోవడానికి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు... సీఎం రేవంత్ రెడ్డి గారు ముఖ్య ఉద్దేశం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడమే నా లక్ష్యం అని గత ప్రభుత్వం పది సంవత్సరాలు కూడా ఏమి చేయని ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సర కాలంలోనే ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ఉంటే చూసుకొని ఓర్చుకోలేక



టిఆర్ఎస్ బిజెపి నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు.. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు కేటాయించారు. ఎమ్మెల్యేల సిఫారసు మేరకు దళిత, గిరిజన నియోజకవర్గాలకు అదనంగా ఇంక కొన్ని ఇల్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.... గత ప్రభుత్వం 10 సంవత్సరాలు చేసిన అప్పులకు వడ్డీకి చెల్లిస్తూ ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి రెండు రోజుల్లోనే నా ఆడపిల్లలకి ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణం చేసే కార్యక్రమం తో పాటు ఇంకా 200 యూనిట్ల విద్యుత్, అమౌంట్ 500 రూపాయలకే గ్యాస్ వరి పండించే రైతుల కోసం పండించిన రైతన్నలకి 500 రూపాయలు బోనస్ తొ పాటు మద్దతు 2320 రూపాయలు అలాగే రైతులు పండించిన ప్రతి గింజని ఉంటుందన్నారు.... మన రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్టు రైతు డిక్లరేషన్ లో రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా సుమారు 21 వేల కోట్ల రూపాయలు 25వేల 600 మంది రైతులు కాపాడమన్నారు. .. గత ప్రభుత్వం అప్పులు చేస్తూ తెలంగాణ ప్రజలను మభ్యపెడితే దానికి భిన్నంగా మన ప్రజా ప్రభుత్వం పేదవాడి కష్టాలు తెలిసిన మన ఇందిరమ్మ ప్రభుత్వం రైతన్నల కష్టాలు, ఆడబిడ్డల కష్టాలు తెలిసిన ప్రభుత్వంగా ఒక్కొక్కటిగా హామీల నెరవేరుస్తూ ముందుకు వెళుతుందన్నారు... పేదవాడికి గడిచిన 10 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం అద్భుతాలు కాగితాల మీద టీవీలు మీద చూపించి మాయమాటలతో రెండు సార్లు గద్దెనేకెనన్నారు. దానికి భిన్నంగా ఈనాడు మన ఇందిరమ్మ ప్రభుత్వం పేదవాడికి ఈరోజు ఏవైతే నాలుగు కార్యక్రమాలు 45 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతాయి అయినా కూడా ఇచ్చిన మాటను తప్పకుండా ఈ కార్యక్రమాలలో ఇప్పుడు మొదలుపెట్టాం ఇది నిరంతరం ప్రక్రియ ఎవరో ఆ ధైర్య పడొద్దు ప్రతిపక్షాలనని మాటలను మోసపోవద్దు అన్నారు...ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణ గారు, స్పెషల్ ఆఫీసర్ అనికుమార్ గారు, జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య గారు, %ఖఖణూ% చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, వివిధ శాఖల జిల్లా మండల గ్రామస్థాయి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**పరకాల, జనవరి 26, ప్రజా జ్యోతి.**

76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల సి ఎస్ ఐ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఏర్పాటు చేసిన భారత రత్న డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, కూడా చైర్మన్ ఇనగాల. వెంకట్రామిరెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్ రావ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, బూర దేవేందర్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్, ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, నాయకులు డాక్టర్. మడికొండ శ్రీను, బొల్లె బిక్షపతి, పాడి ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు



పోరండ్ల సంతోష్, గొర్రె రాజు, శనిగరపు రజిని నవీన్, బండి సదానందం గౌడ్, పరకాల పట్టణంలోని అన్ని కులసంఘాల భాద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు, వార్డు ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది

**హసన్ పర్తి,జనవరి-26(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి చెరువు మూలమలుపు వద్ద ఉన్న ఊరి చివరి మురికి కాలవలో పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తిని స్థానికులు చూసి 108 అంబులెన్సు కి ఫోన్ చేయడంతో అక్కడికి చేరుకున్న ఎల్కతుర్తి 108 సిబ్బంది స్థానికుల సహాయంతో అతనికి ఉన్న మురికిని శుభ్రం చేపించి అంబులెన్స్ లోకి తీసుకొని ఉన్నత వైద్యుల సలహా మేరకు తగు చికిత్స చేసి యం జి యం హాస్పటల్లో అడ్మిట్ చేయడం జరిగింది. డ్యూటీ లో ఉన్న అంబులెన్సు సిబ్బంది ఇ యం టి విద్యాసాగర్, పైలెట్ రాజు లకు పలువురు అభినందనలు తెలియజేశారు.





## ఇందిరమ్మ రాజ్యం ప్రజల కళ్ళల్లో ఆనందం

### ప్రతి లబ్ధిదారుడికి ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రేషన్ కార్డు ఆత్మీయ భరోసా

**లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసిన అధికారులు**

**భీమదేవరపల్లి జనవరి 26 (ప్రజా జ్యోతి):** నాలుగు గ్యారెంటీ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు ఐదుగురు చొప్పున గ్రామసభలో ఎంపిక అయిన సభ్యులకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని వినిపించారు.ఇందిరమ్మ రాజ్యం గతంలో పూర్వ వైభవం రావాలని ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తో పాటు రైతులకు రైతు భరోసా లాంటి కార్యక్రమాలను ప్రారంభించుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం అధికారుల సమక్షంలో లబ్ధిదారులు అర్హత పత్రాలను అందించారు. జిల్లా అధికారులతో పాటు మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు గ్రామసభలో లబ్ధిదారుల అర్హతల పట్ల పలు సూచనలు అందించారు ,ఈ కార్యక్రమంలో మండలంలో ఏర్పాటు చేసిన ప్రజా-పాలన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుడుతున్న నేపథ్యంలో ఆ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన అధికారులు,నాయకులు మాట్లాడుతూ 13 నెలల క్రితం ఏర్పడిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను 100 రోజులలో ఆరు గ్యారంటీ లను అమలుచేశారని అన్నారు.ఆర్టీసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం,పేదలకు కార్పొరేట్ వైద్యం 10 లక్షల వరకు పెంచారని,200 యూనిట్ల వరకు గృహ అవసరాలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నారని తెలిపారు. గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేదల కళ్లలో వెలుగులు నింపడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం జనవరి26 నుండి అమలు చేస్తుందని,భూమి లేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ను అందజేస్తున్నట్లు తెలిపారు.రైతు భరోసా కింద ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన అందరికి కులగణన సర్వే ఆధారంగా నూతన రేషన్ కార్డులు ఇస్తామని చెప్పారు.గ్రామ సభలో దరఖాస్తు చేసిన వారికి వారి అర్హతలను బట్టి నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డు లు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అమలు చేస్తామని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఏపిడి శ్రీనివాసరావు, ఎంపీడీవో వీరేశం ,తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ,ఎంపీ ఓ నాగరాజు, వ్యవసాయ అధికారి ,తదితరతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మంత్రులపర్యటన సందర్భంగా బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**హసన్ పర్తి,జనవరి-26(ప్రజాజ్యోతి):** మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు కొండ సురేఖ హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామ పర్యటనలో భాగంగా నేతలు 66వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పాపుశెట్టి శ్రీధర్,ఆత్మ చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, హసన్ పర్తి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బండి రజినీకుమార్, జట్టి రాజేందర్ మండల్ యూత్ అధ్యక్షులు మేక భగవాన్ రెడ్డి,బిఆర్ఎస్ పెంబర్తి గ్రామ అధ్యక్షులు కొయ్యడ గోపికృష్ణ, మాజీ పెంబర్తి గ్రామ అధ్యక్షులు ఇల్లందుల గణేష్, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు సొరం నాగరాజు, నలిగేటి సాంబయ్య లను ముందస్తు అరెస్ట్ చేసి హసన్ పర్తి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.



# ఎస్సార్ యూనివర్సిటీలో ముగిసిన స్పార్కిల్ -25 వేడుకలు

**హసన్ పర్తి, జనవరి-26(ప్రజాజ్యోతి):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం అనంతసాగర్ శివారులోని ఎస్సార్ యూనివర్సిటీలో రెండు రోజులుగా నిర్వహిసున్న స్పార్కిల్ -2025 వేడుకలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సార్ యూనివర్శిటీ ఛాన్సలర్ ఏ. వరదారెడ్డి, ప్రో-ఛాన్సలర్ ఏ. మధుకర్ రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్, రిజిస్ట్రార్ డా. అర్చన రెడ్డి, డీన్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్ డా. ఏ.వి.వి. సుధాకర్, స్టూడెంట్ కౌన్సిల్ కన్వీనర్లు శశిధర్ రెడ్డి, భవాన పానిశ్రీ పాల్గొన్నారు. విద్యార్థులు,అధ్యాపకుల ప్రతిభను వెలుగులోకి తెచ్చే వేదికగా ఈ వేడుకలు కొనసాగాయి. వెల్కమ్ డాన్స్ - క్లాసికల్ ఫ్యూజన్ తో కార్యక్రమం ప్రారంభమై, ప్రేక్షకులను ఆకట్టుకుంది. అనంతరం, కాక్టైల్ థీమ్ ప్రదర్శన ద్వారా ఆకర్షణీయ ప్రదర్శనల శ్రేణి ప్రారంభమైంది. హనుమాన్ థీమ్ ప్రదర్శన భారతీయ పురాణగాథలను, శక్తిని ప్రతిబింబిస్తూ ప్రేక్షకులను అలరించింది. గర్ల్స్ థీమ్ ప్రదర్శన విద్యార్థినుల సామర్థ్యాన్ని వ్యక్తపరుస్తూ అద్భుతంగా సాగింది. డ్రామా యాక్ట్ భావోద్వేగపూరితంగా ఉండగా, ఫోక్ థీమ్ ప్రదర్శన భారతీయ సంప్రదాయాలను ప్రదర్శించింది. ఫ్యాకల్టీ థీమ్ ప్రదర్శన పరిశీలకుల ప్రశంసలు అందుకోగా, ఫ్యాషన్ ర్యాంప్ వాక్ షో వేడుకకు మెరుగు కలిగించింది. గ్యాంగ్‌స్టర్ థీమ్ డాన్స్ ఉత్సాహాన్ని రగిలించింది, అలాగే తేజ్ ఇండియా ఇన్ఫ్లుయెన్సెస్ గెస్ట్ స్పీచ్ విద్యార్థులకు ప్రేరణను అందించింది. సూట్స్ అండ్ బూట్స్ థీమ్ ప్రదర్శన ఆకర్షణీయంగా సాగగా, సే నో టు డ్రగ్స్ అవేర్‌నెస్ యాక్ట్ సామాజిక సందేశాన్ని స్పష్టంగా వ్యక్తం చేసింది. అర్బన్ మాస్ డాన్స్, కపుల్ థీమ్ ప్రదర్శన, కోర్-3 గ్రూప్ యాక్ట్ సమన్వయం, సృజనాత్మకతను చాటాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగింది, అయితే ప్రధాన ఆకర్షణగా శన్ముఖ ప్రియ, ఆమె మ్యూజికల్ బ్యాండ్ ప్రదర్శన నిలిచింది. ఆమె తన ప్రత్యేక గాత్రశైలితో విద్యార్థులను అలరించారు. శన్ముఖ ప్రియ పాడిన పాటలు,బ్యాండ్ ప్రదర్శించిన సంగీతం విద్యార్థులను ఉత్సాహంతో నింపాయి. విద్యార్థులు ఆమె ప్రదర్శనను ఆస్వాదిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం సాంస్కృతిక ప్రతిభను వెలుగులోకి తెచ్చి, విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రోత్సాహం అందించడంలో విజయవంతమైంది. ముఖ్య అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించి, విశ్వవిద్యాలయ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా ఈ వేడుకలు చక్కటి వేదికగా నిలిచాయని పేర్కొన్నారు.







# రవాణా శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్ పోటీలు

## - ఉప రవాణా కమీషనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్

**హసన్ పర్తి,జనవరి-26(ప్రజాజ్యోతి):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రిపబ్లిక్ డేను పురస్కరించుకొని రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉప రవాణా కమీషనర్ డాక్టర్ పుప్పాల శ్రీనివాస్ హన్మకొండ జిల్లాలోని పాఠశాలల విద్యార్థులకు జిల్లా విద్యా శాఖాధికారి సహకారంతో రొడ్డు భద్రతపై జిల్లా స్థాయి వ్యాస రచన, ఉపన్యాస, స్కిట్, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు మరియు సర్టిఫికేట్లు ప్రధానము చేసారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న హెూమ్ గార్డ్ రాజయ్య యాదవ్

**హసన్ పర్తి,జనవరి-26(ప్రజాజ్యోతి):** వరంగల్ కమిషనర్ రేట్ లో కమ్యూనికెషన్ విభాగం లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న హసన్ పర్తి మండలం భీమారం గ్రామానికి చెందిన కొండం రాజయ్య యాదవ్ కు అరుదైన గౌరవం దక్కింది.విధి నిర్వహణ లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గణతంత్ర దినోత్సవా న్ని పురస్కరించుకొని ఆదివారం వరంగల్ కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు రాజకీయ నాయకులు, కుల సంఘ నాయకులు అభినందించారు.



# హసన్పర్తి 66వ డివిజన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**హసన్ పర్తి,జనవరి-26(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి 66వ డివిజన్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా హసన్ పర్తి గ్రామ పంచాయితీ, గాంధీ విగ్రహం వద్ద భాజపా నాయకులు, గ్రామ ప్రజలతో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం జడ్పీఎస్ఎస్ బాయ్స్, పీఎం జెడ్పీఎస్ఎస్ గర్ల్స్ స్కూల్, సుజాత స్కూల్,నేతాజీ హై స్కూల్ లో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు 76వ గణతంత్ర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాస్టర్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మార్పెల్లి రామచంద్రారెడ్డి గారు, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, రైల్వే బోర్డు మెంబర్స్ మేకల హరిశంకర్, దాసరి రాజు, మహిళా మోర్చా నాయకులు గరిగే మాధవి, హసన్ పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, ఓబిసి జిల్లా అధికార ప్రతినిధి పెద్దమ్మ నాగరాజు, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్,డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, శీలం బిక్షపతి, వేల్పుల మహేందర్, మారం రాజేష్, పెద్దమ్మ నరేష్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కుంబర్కర్ సాయి, ఎస్ టి రాజు,నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.

